# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 11, జూలై 2025 — 16 పేజీలు


## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలి



16వ పేజీలో...

# ప్రగతి పరిశీలనకు సన్నద్ధం!



- పంచాయతీల ప్రగతి పరిశీలన స్వచ్ఛ పురస్కారాలకు గ్రామాల ఎంపిక
- పరిశీలనకు రానున్న కేంద్ర బృందాలు
- గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- ఒక్కొక్క జిల్లాలో 20 గ్రామ పంచాయితీల ఎంపికకు నిర్ణయం
- ప్రతి గ్రామంలో 16 గృహాల్లో సర్వే

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వివిధ పథకాల కింద నిధులను మంజూరు చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో విద్య, వైద్యం, రహదారులు, మంచినీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి నూతన పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీంతో గ్రామాలు అగ్ర భాగాన అభివృద్ధిలో నిలుస్తున్నాయి. ప్రస్తుతము ఏ గ్రామాన్ని చూసినా కనీస సౌకర్యాలు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి.

7 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త



## మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనుల వేగం పెంచాలి

కలెక్టర్ పమేలా సత్పతి

9వ పేజీలో...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికా రులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌ లిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.



## భక్తిశ్రద్ధలతో.. శిరిడిసాయిబాబా, గీతమందిర్‌లో గురు పౌర్ణమి వేడుకలు..

### గురునామస్మరణతో మారుమ్రోగిన జమ్మికుంట

16వ పేజీలో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

వ్యాసపౌర్ణమి (గురుపౌర్ణమి) పర్వదినం సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మిగణపతి శిరిడిసాయిబాబా, శ్రీకృష్ణ గీతామందిర్ ఆలయాలలో ఉదయం 5గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయాలలో కాగడ మండపారధన, ఆవాహిత దేవత హోమం, పూర్ణహుతి, నక్షత్ర కలశభిషేకం, పంచామృతాభిషేకం, నవగంగాభిషేకం, అశేశంగా తరలివచ్చిన భక్త జనుల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు.

# సిరిసిల్ల వార్త

## ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా నిర్వహిద్దాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా సంబంధిత శాఖ అధికారులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు .గడిచిన 10 రోజుల్లో జిల్లాలో 31మంది పిల్లలను రెస్క్యూ చేసి సిడబ్ల్యూసి ముందు హాజరుపరచగా తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ ముస్కాన్ టీమ్ లో ఉన్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో



రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు . గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేటలోని రైతు వేదికలో నేషనల్ అగ్రో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన సొసైటీ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్స్య సంపద పెంపొందించడానికి తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని చెరువుల్లోకి సకాలంలో చేప పిల్లలు పంపిణీ చేస్తుందనీ తెలిపారు. బలహీన వర్గాల ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తుందని అన్నారు .గతంలో మిడ్ మానేరులో చేపలను వదలడం జరిగిందని, మన ప్రాంతంలో మల్కపేట్ రిజర్వాయర్ కుడా అందుబాటులోకి వచ్చిందని వాటిలో కూడ చేపల పెంపకం ఏర్పాట్లు విధానం పరిశీలించాలన్నారు

## ఎరువులు ,విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో ఎరువులు , విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని విక్రయదారులను, అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని శ్రీనివాస్ ఎరువులు !! విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్, విక్రయ దుకాణాలను , గోదాములను, ఆవునూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎరువులు !! విత్తనాలు దుకాణాల్లో ఎరువులు, విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఎరువులు !! విత్తనాలు, కోరమండల్ మన



గ్రోమోర్ విక్రయ దుకాణాలలో, ఆవునూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా కోరమండల్ మన గ్రోమోర్ గోదాములో యూరియా స్టాక్ లేనట్లు గమనించి సదరు దుకాణంకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించి యూరియా స్టాక్ వెంటనే తెప్పించాలని ఆదేశించారు.

## అక్రమంగా మట్టి తరలింపు

**జిల్లా టాస్కోఫ్ర్స్ పోలీసులు దాడులు,05 ట్రాక్టర్లు,01జేసిబి లు స్వాధీనం**

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబద్ మండలం చిప్పలపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్కోఫ్ర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో దాడులు చేయగా 05 ట్రాక్టర్లు, ఒక జేసిబి స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు నిమిత్తం ట్రాక్టర్లు, జేసిబి వాటి డ్రైవర్లను ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగింది. ఈసందర్భంగా టాస్కోఫ్ర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి



అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.

## నిధుల మంజూరికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హామీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వంతడుపుల గ్రామములో ఉన్న పలు సమస్యలపై కేంద్ర హోం శాఖ సాయ మంత్రిని గురువారం గ్రామస్తులు కలిశారు.ప్రజలకు త్రాగు నీటి వసతి కొరకు బావి, మోటారు మరియు ముదిరాజు సంఘ భవన నిర్మాణం కోసం గ్రామస్తులు కోరగా మంత్రి స్పందించి త్వరలో మంజూరికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామ బాల్ రెడ్డి,చెమ్మనగొట్టు శ్రీనివాస్,గొడుగు ఆంజనేయులు,బాల రాజు, కనుకయ్య,స్వామి,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలములో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్,ఫార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ ఏరియర్స్ బిల్లులు చెల్లించాలని కోరారు.చాలా మంది ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు,సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు క్లైమ్ చేసుకున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను కూడా ప్రభుత్వం విడుదల చేయాలనీ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడం అభినందనీయమన్నారు.ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుని ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలన్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు అధికారులు

వీర్నపల్లి ప్రభాత వార్త:



వనమహోత వం కార్యక్రమంలో భాగంగా అట వీశాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు వీర్నపల్లి రంగంపేట గ్రామాల శివారు అటవీ ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల తాసిల్దార్ ముక్తార్ పాషా,మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డైరెక్టర్ చంద్రమోళి,జోగుల మంజుల కాంతయ్య,భూక్య మదన్ నాయక్,భూక్య సంతోష్ నాయక్, బానోత్ రాజు నాయక్,భూక్య ప్రకాష్ నాయక్,పని శివరామకృష్ణ,రంగంపేట మాజీ సర్పంచ్ లింగం, గొల్లపల్లి,వీర్నపల్లి, అల్మాస్పూర్ అటవీ సెక్షన్ అధికారులు సక్కారాం,రంజిత్ కుమార్,పద్మలత, అటవీ బీట్ అధికారులు సతీష్, శ్రీకాంత్,కిరణ్,బేస్ క్యాంపు సిబ్బంది,ప్లాంటేషన్ వాచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొల్లారం చంద్ర మోలి జెండా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత ముప్పై ఒక ఏళ్ల పోరాట ఫలితం గానే వర్గీకరణ ఆమోదం పొందిందన్నారు. మాదిగ,మాదిగ ఉప కులాల హక్కుల కోసం కృష్ణ మాదిగ జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామం లో ఎమ్మార్పీఎస్ ను స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉద్యమాన్ని అహర్నిశలు కొనసాగించారాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పసుల సుధాకర్,పసుల కమలాకర్,బొల్లారం తిరుపతి,బొల్లి కరుణాకర్,పసుల డేవిడ్ రాజు,బూడిద సంతోష్, పసుల రఘు,బొల్లారం నానక్,బందారం ప్రేమ్, దొమ్మటి రాజయ్య,బొల్లారం దుర్గయ్య,తిరుపతి, జంగపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వంతడుపులలో ఉచిత ప్రజా వైద్య శిబిరం



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వంతడుపుల గ్రామములో గురువారం ఉచిత ప్రజా వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ సన్ రైస్ హాస్పటల్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి స్పందన లభించింది. దాదాపు రెండు వందల మందికి వివిధ పరీక్షలు నిర్వహించి కావాల్సిన వారికి ఉచిత మందులు అందించారు. ఆ కార్యక్రమములో డాక్టర్ వెంటటేష్,మేనేజర్ రాజేందర్, కోర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్,సిబ్బంది, గ్రామ యువకులు శ్రీనివాస్, దొమ్మాటి అనిల్,గడ్డమీది తిలక్,పిల్లి లచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మానకొండూర్, ప్రభాతవార్త :



నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గట్టుదుద్ద నపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను గ్రామ కాంగ్రెస్ నేతలు పంపిణీ చేపట్టారు. అనంతరం ఇందిరమ్మ పథకంలో మంజూరైన లబ్ధిదారులకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, మాటా ్లడుతూ ఇంద్రమ్మ లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకోవాలని, దశలవారీగా ప్రభుత్వం డబ్బులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చెయ్యలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో... ఆకుల నర్సింగరావు, నీరటి మొగిలి, పాంద్రాల కనక రాజేశం, ఆకుల బాబురావు, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, నాగపూరి తిరుమల, పాంద్రల శ్రీనివాస్, కనకం కొమురయ్య, గొర్రెంకలా శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూజా మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గురు పౌర్ణమి పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని స్పెక్ట్రమ్ స్కూల్‌లో గురు పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్పెక్ట్రమ్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి లీలా, ఉపాధ్యాయులకు భారతీయ సాంస్కృతి ప్రకారం వారికి బొట్టుపెట్టి, శాలువా, పూలతో, చిరు కానుకలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు సొమారపు లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రథమ గురువు అమ్మ అని, అదేవిధంగా మన జీవితంలో మనకి మార్గదర్శనం, ఆధ్యాత్మికంగా, శిక్షణలో ఎందరో వ్యక్తులు మనం గురువుగా భావించి వారిని పూజించుకునే రోజు ఈ రోజు అని, వారిని గుర్తు చేసుకుంటూ, అదేవిధంగా వారిని ఘనంగా సత్కరించుకోవడం అనేది భారతీయ యొక్క సనాతన ధర్మమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా స్టేట్ జనరల్ సెక్రెటరీ శివాజీ, శ్రీకారం వైస్ ప్రెసిడెంట్ మంజు, బిజెపి సీనియర్ నాయకులు సాగి కిషన్ రావు, మాజీ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కంది విత్తనాలు పంపిణికి సిద్ధం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి, భీమారం మండలాలకు సంబంధించి మినీ కిట్స్ రూపంలో కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ షాహిద్ అలీ తెలిపారు. ఎన్ఎఫ్ఎస్ఎం పథకంలో భాగంగా ఎల్ ఆర్ జి 52, పి ఆర్ జి 176 రకం కంది విత్తనాలు ఏఎంసీ చైర్మన్ మ్యాదం వినోద్, డైరెక్టర్ల సమక్షంలో రైతులకు అందజేశారు. 45 బస్తాలు నాలుగు కిలోలవి మినీ కిట్స్ రూపంలో వచ్చాయని, కావలసిన రైతులు పైన తెలిపిన కంది విత్తనాలు సబ్సిడీ మీద తమ పట్టాదారు పాసుబుక్ తెచ్చిరైతులు తీసుకున్న వెళ్లవచ్చని వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మంజుల, రచన, నాయకులు పాల్గొన్నారు.



## కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై తిరిగితే జరిమానాలతో పాటు కేసులు నమోదు

**- పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేశ్**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు తిరిగితే జరిమానాలతోపాటు కేసులు నమోదు చేస్తామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేశ్ హెచ్చరించారు ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన ఆముదాల తుకారం అలాగే కనగర్తి గ్రామానికి చెందిన కొట్టే దినేష్ యొక్క కేజీవీల్ ట్రాక్టర్ తో రోడ్డుపై వెళుతుండగా అదుపులోకి తీసుకున్నామని అదుపులో తీసుకున్న కేజీ వీల్ ట్రాక్టర్ ను తహసిల్దార్ కార్యాలయానికి తరలించడంతో తహసిల్దార్ ధీరజ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటిసారి తప్పుగా 5000 రూపాయల జరిమానా విధించారని ఎస్సై రమేష్ తెలిపారు..రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం నిషేధించడం జరిగిందనీ కేజ్ వీల్స్ ట్రాక్టర్ ఓనర్స్ కు సూచించారు. కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై తిరగడం ద్వారా రోడ్లు శాశ్వతంగా చెడిపోతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వివరించారు, గ్రామాలలో రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ లు తిరుగుతూ కనబడితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కేజీ వీల్ ట్రాక్టర్ ను సీజ్ చేస్తామని అలాగే ట్రాక్టర్ డ్రైవర్లు సహకరించాలని తెలిపారు ట్రాక్టర్ డ్రైవర్లు కేజీ వీల్స్ కు పట్టీలు వేయించుకోవాలని తెలియజేశారు ఎవరైనా కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ల పై రోడ్లపై తిరుగుతే సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514 కు సమాచారం అందించాలని సూచించారు.

## మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బోయ పద్మ, అయిలు మల్లేష్, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ తో పాటు గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు మార్క సతీష్ దాసరి కోటి తదితరులు పాల్గొన్నారు

## కోతుల దాడిలో సుదర్శన్ మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన రెవెన్యూ కార్యాలయ తాత్కాలిక మాజీ ఉద్యోగి బుర్ర సుదర్శన్ కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. వివరాల ప్రకారం.... గత నెల రోజుల క్రితం సుదర్శన్ ను తన ఇంటి వద్ద కోతులు దాడి చేసి కుడి కాలును కరిచాయని, గాయం తీవ్రం కావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసు పత్రిలో, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. పరిస్థితి విషమం కావడంతో వరంగల్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రెవిన్యూ కార్యాలయ తాత్కాలిక ఉద్యోగి బుర్ర సుదర్శన్ మూర్తి పట్ల హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్య సంతాపం వ్యక్తం చేశారు. తహశీల్దార్ కనకయ్యతో పాటు నాయబ్ తహశీల్దార్ సందీప్, ఎండి. నవాజ్, ఆర్ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్, భాస్కర్, పలువురు రెవెన్యూ ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రెవిన్యూ ఉద్యోగులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు

## నేరాలు-దారుణాలు

## చెట్టుకు కట్టి.. చితక కొట్టి గడ్డి మందు తాగించే యత్నం

**-అడ్డుకున్న రైతులు**

**-పోలీసులకు సమాచారం కేసు నమోదు**

**- ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు,ఎన్గల్‌లో ఘటన**

చందుర్తి, ప్రభాతవార్త:

భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని నెపంతో యువకుడ్ని చెట్టుకు కట్టేసి, చితకబాది ఆపై గడ్డి మందు తాగిచ్చే యత్నం చేసిన ఘటన చందుర్తి మండలం లో సంచలనం రేపింది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం.. చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని మహేందర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ వివాహితో అక్రమ సంబంధం ఏర్పరచుకున్నాడు. ఆ వివాహిత భర్త గల్ఫ్ బాట పట్టాడు. ఇటీవల గల్ఫ్ నుంచి తిరిగి వచ్చిన వివాహిత భర్త, అక్రమ సంబంధం గురించి తెలుసుకున్నాడు. మహేందర్ తో మాట్లాడాలని మంగళవారం ఎన్గల్ గ్రామ శివారులోకి పిలిపించుకున్నాడు. అక్రమ సంబంధం ఎందుకు పెట్టుకున్నావని మహేందర్ తో వాగ్వాదానికి దిగాడు. అప్పటికే తిరుపతి తన స్నేహితుడు మార్త సాయి తో కలిసి మహేందర్ ను చెట్టు కట్టేసి తీవ్రంగా చితకబాదాడు. ఇది గమనించిన చుట్టుపక్కల ఉన్న రైతులు 100కు డయల్ చేసి సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మహేందర్ ను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన మండలంలో సంచలనం రేపింది. ఇరు వర్గాలపై కేసు నమోదు.. ఎస్సై రమేష్ రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని మహేందర్ ను చెట్టు కట్టేసి కొట్టిన కేసులో తిరుపతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన తిరుపతి భార్యను వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయడంతో మహేందర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యోగం రాలేదని బెంగతో యువకుని ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉద్యోగం రాలేదని బెంగతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారము గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన లోక శ్రీకాంత్ (25) యువకుడు గ్రామంలోని ఊరి చివరలో ఉన్న వారి పొలం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాదు నుండి బుధవారము రాత్రి స్వగ్రామానికి వచ్చిన యువకుడు ఉద్యోగం రాలేదని బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## రచ్చపల్లి క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం

**- ఒకరికి తీవ్ర గాయాలు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూల మలుపు వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. మంథని నుండి భూపాలపల్లి జిల్లా తాడిచెర్లకు చెందిన వ్యక్తి బండి గణేష్ మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని ఆనంద్ నగర్ ప్రాంతానికి చెందిన తోకల శివ (19) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం శివ ఇంట్లో ఒక రూమ్ లో గడియ పెట్టుకొని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గమనించిన కుటుంబ సభ్యులు తలుపు పగలగొట్టి యువకున్ని ఆసుపత్రికి తరలించారు. యువకుడు అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. యువకుడి మృతికి కారణాలు ఇంకా తెలియ రాలేదు. చేతికొచ్చిన కొడుకు నిర్జీవంగా పడి ఉండడంతో యువకుని తల్లిదండ్రులు, చెల్లెలు శోకసంద్రంలో మునిగిపోయారు. యువకుని తండ్రి తోకల లింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## గ్లోబల్ హైయిట్స్ స్కూల్లో గురు పౌర్ణమి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు లోని గ్లోబల్ హైయిట్స్ స్కూల్ లో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు గురువులను సన్మానించి, గురువులకు వందన సమర్పణ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి ్మ మాట్లాడుతూ గురువులు దైవస్వరూపులు, జ్ఞాన ప్రసాదకులు అని, వారి యొక్క జ్ఞానం ప్రపంచానికి, విద్యార్థులకు మార్గదర్శకం కావాలని, హైందవ సనాతన ధర్మ గురు పరంపర, గురుకుల వ్యవస్థ కారణంగా విద్యార్థు లలో మంచి గుణాలు, సత్ ప్రవర్తన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో.... పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరంలో గురుపూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, తెలుగు పండితులు పిన్నంశెట్టి భానుమూర్తి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ గురుపూర్ణిమ యొక్క గొప్పదనాన్ని, గురుపూర్ణిమ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. విద్య యొక్క విశిష్టత లో బాగంగా గురువు నేర్పే విద్య లో మానవీయ



సంబంధాలు, కర్మ సిద్ధాంతాలు సంస్కృతి సాంప్రదాయాలు జ్ఞానం ఇవన్నీ నేర్పించడమే విద్య...ఆ విద్య ను నేర్చుకునేవారు విద్యార్థులు అవుతారన్నారు. అనంతరం పాఠశాలలోని గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి చెట్పల్లి శంకర్, ప్రబంధకారుని కోశాధికారి నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## నూతన అధ్యక్షుని సన్మానించిన జువ్వాడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు లో గల పెద్దమ్మ దేవాలయ వద్ద ముదిరాజ్ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తుపాకుల భాజన్న ఎన్నికగాక ఆయనను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకుపోరుమల్ల అయోధ్య గ్రామాల మధ్యలో రోడ్డు నిర్మాణం కొరకు రూ. 2 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం దం వినోద్ యాదవ్ పరిశీలించారు. ఆయన వెంట పోరుమల్లా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనిరెడ్డి తిరుపతి రెడ్డి, ఎండి. మజీద్,ఎలేటి నారాయణ, వెంకటాద్రిలున్నారు

## ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

రెండు దుకాణా లకు రూ. 2 వేల జరిమానా



**నల్లగొండ, ప్రభాతవార్త జులై 10:** నల్గొండ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. పట్టణంలోని ఆర్పీ రోడ్ లోని పలు చికెన్ సెంటర్ల తో పాటు కిరాణం దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఆదేశాల మేరకు సహాయపు కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 120 మైక్రాలకు తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న రెండు దుకాణాలకు రూ. 2000 చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం రోజురోజు పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాలకు పైబడిన ప్లాస్టిక్ నే వాడాలని సూచించారు. పట్టణంలో అన్ని దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రైతు సమాజ నిర్మాణం కోసం సాగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు నంద్యాల ప్రదీప్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో జనాభా దినోత్సవం సందర్బంగా వ్యాస రచన పోటీలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకొని మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపన్యాసకులు అనీష్ రాజు, విశ్వ ప్రసాద్,సాయి, కృష్ణ,రాంబాబు, రాజశేఖర్, నాగేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, జులై 10:**



ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టి, జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండలం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 60 శాతం మంది విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని ప్రైవేట్ స్కల్స్ బస్సులు వచ్చి ఏ విధంగా తీసుకువెళ్తున్నాయో ఆ విధంగా ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లాలి ఇలా చేస్తే దీని ద్వారా వారి సమయం వారి శక్తి వారి ప్రతిభ వృధా కాకుండా ఉంటుంది చదువు పైన మరింత శ్రద్ధ పెడతారు కాబట్టి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి ప్రభుత్వ స్కూళ్లు మూతపడకుండా ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లోనే చదువుకునే అవకాశం ఉంటుంది. త ద్వారా పేద , మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ మంది చదువుకునే అవకాశం విద్యావ్యవస్థ కూడా మెరుగు పడుతుంది. కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు సరిగ్గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జే ఏ సి తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సాగర్ నియోజకవర్గ కో ఇంచార్జ్ మామిడి రవి, మండల నాయకులు గోవర్ధన్, లక్ష్మణ్, వంశీ , రాజు, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రాణదాతలు పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై10** సూర్యాపేజిల్లా ఆత్మకూరు యస్ మండలం గట్టికల్ గ్రామం నీరు పేద కుటుంబానికి చెందిన మేరాపాక లక్ష్మి ్మ గత 3 సం.క్రితం క్యాన్సర్ తో మరణించగా, ఇప్పుడు తండ్రి రాములు గత 5 రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మరణించగా తమ ఇద్దరు కుమారులు (శివ 9 సం., సాయి 5 సం. అనాథలు అయ్యారు, ఈ పరిస్థితిలో అయిన వారు అక్కున చేర్చుకోకపోయిన, అన్ని తానే అయి కులాలకు అతీతంగా మానవతా దృక్పథంతో స్పందించి రాచకొండ రమేష్ గారు కన్న తండ్రిలాగా అక్కున చేర్చుకుని అలాన పాలన చూస్తూ మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని నిరూపిస్తున్నారు, మిత్రుడు రక్ష ఫౌండేషన్ మురళి ద్వారా విషయం తెలుసుకున్న ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్ మంచి మనసుతో స్పందించి, ఆత్మకూరు యస్ శీ। శ్రీకాంత్ చేతుల మీదుగా 3 నెలలకి సరిపడ నిత్యావసర సరుకులు, 5000/ రూపాయలు ఆర్థిక సహాయం,అలాగే నా మిత్రుడు నెమ్మాది రమేష్ ఇద్దరి పిల్లలకు రెండు జతల బట్టలు పంపిణీ అలాగే పుట్ట వెంకటేష్ తరుపున 1000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ గొప్ప కార్యక్రమంలో అడిగిన వెంటనే కాదనకుండా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ,ఈ కార్యక్రమంలో ఆత్మకూరు యస్ శ్రీకాంత్ ,ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్,జానకిరాములు,వెంకటేష్ పాత్రికేయ మిత్రులు సైదులు, రాజ్ కుమార్,ఉపేందర్,కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందాలచే అవగాహన కార్యక్రమం

ఒక మార్పు అభివృద్ధికి మలుపు



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త, ప్లాస్టిక్ పై పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి, పొడి, హానికరమైన చెత్త గురించి, ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని, రోడ్లమీద,మురికి కాలువలో, ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య కి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పి లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామంలో గురువారం రోజున జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ 40 లక్షలతో డబల్ బెడ్ రూం ఇండ్ల మోలిక సదుపాయాలకు శంకుస్థాపన చేసి 20 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులు పరిశీలించి 25 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు అనంతరం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దావకానాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పైసా పూర్తిగా సద్వినియం చేసుకోవాలన్నారు ఇంకుడు గుంతల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రతి ఇంత ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎమ్మార్వో శ్రీనివాస్, డిఈ మిలింద్ ఎంపీఓ రవి బాబు మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి మాజీ



సర్పంచ్ లు చెరుకు జాన్ గర్వంధుల గంగన్న,నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం, గిద్ద శంకర్ మల్లారెడ్డి నరేష్ బోనగిరి నారాయణ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి,సత్తి రెడ్డి పురిపాటి రాజిరెడ్డి,మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజిరెడ్డి,చంద్ర రెడ్డి,ములసపు మహేష్,రంగు మహేష్,నరేష్,రాజేష్ సూర్య ప్రకాష్ సత్తెమ్మ మహిళలు యువకులు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ మత్స్య రైతు దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జాతీయ మత్య రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం జూలై 10వ తేదిన జరుపుకుంటారు దీనికి కారణం గల 1957 జూలై 10వ తేదిన హిరలాల్ చౌదరి కె.హెచ్ అలికుని అను శాస్త్ర వేత్తలు మనదేశంలో మొట్ట మొదటి సారిగా భారత దేశ మేజర్స్ కార్ప్ చేపలైన బొచ్చే, రోహు, మ్రిగాల చేపలలో కృత్రిమ పద్ధతిలో అందో త్పత్తిని చేసే పద్ధతిని విజయ వంతంగా కనుగొన్నారు వారిని స్మరించుకొని జూలై 10 తేదీన జాతీయ మత్స్య రైతు దినోత్సవం గా జరుపుకుంటాము. అలాగే గురువారం రోజున ఐడి ఓసి జగిత్యాల మత్స్య శాఖలో ఈ కార్యక్రమాన్ని జిల్లాలో గల మత్స రైతుల సమక్షంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మత్స్య రైతులను గౌరవించుచూ, చేపల రైతుల కృషిని గుర్తించారు చేపల ఉత్పత్తిని పెంచడం ఆహార భద్రత ఆదాయాన్ని పెంచు మార్గాలు సూచించారు.వీరి విజయ పరితంగానే ఈనాటి జనాభాకు సరిపడ చేపల ఉత్పత్తి జరిగి అధిక ప్రోటీన్ విటమిన్స్, అధిక పోషక విలువలు గల చేపలు సరిపడా లభిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లాలో గల మత్స్య రైతులు మత్స ్యకారులు మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ మత్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలోని శ్రీ



వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలల లో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ చంద్ర ప్రకాష్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా పాఠశాలలో వ్యాసమహర్షి, సరస్వతి మాత కు పూజాది కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.గురుపౌర్ణమి ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యాస మహర్షి యొక్క గొప్పతనం గురించి పిల్లలకు తెలియజెప్పారు. గురు పౌర్ణమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి గురువుల వలనే జీవితం లో వెలుగు వస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండి చక్కగా చదువుకోవాలని సమాజ నిర్మాణంలో గురువులదే ప్రముఖ పాత్ర అని తెలియజేశారు.కార్యక్రమనంతరం విద్యార్థిని,విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చెసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాస్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బూడిగ జంగాల కాలనీలో పోచమ్మ బోనాల ఉత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టవిణంలోని బేడ బుడిగజంగాల కాలనీలో గురువారం ఆషాఢ మాసం సందర్భంగా పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తి, నృత్యాలతో ఆహ్లాదపరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైరా భూమగౌడ్, బండ శంకర్, బేడా బుడిగజంగం సంఘ అధ్యక్షులు చెన్నూరి వెంకటయ, భాస్కర్ రావు, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్, మల్లారెడ్డి, అజయ్ గౌడ్, రవీందర్ రావు, విజయ్, య, పర్వతం జనార్దన్, సిరిగిరి సారయ్య, సిరిగిరి వెంకటయ్య, పర్వతం ప్రసాద్, నూనె కనకయ్య, పర్వతం చంద్రయ్య, మోతె సమ్మయ్య తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీ కి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి జగిత్యాల పట్టణానికి చెందిన చెట్టే గంగరాజు గారికి రూ .24,000/, సామల రిషికా గారికి:రూ .11,000/, మరియు ఆరవెల్లి గ్రామానికి చెందిన మంద రాజవ్వ రూ .11,000/ మంజూరైన చెక్కులను గురువారం జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధి దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవెల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అల్లాల ఆనంద్ రావు,వాళ్లేం మల్లేశం,వొళ్ళాల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్, గంగిపెల్లి శేకర్,గాజుల శ్రీనివాస్, పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం గోదావరి తీరా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి వరదల ఉధృతి పెరిగే అవకాశం ఉందని తీరప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బీర్ పూర్ మండల ఎస్.ఐ రాజు సూచించారు.కడెం పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, గురువారం రోజు కడెం ప్రాజెక్ట్ వరద గేట్ల నుండి నీరు విడుదలయ్యే అవకాశం ఉందని అందువల్ల, నదీ పరీవాహక ప్రాంతంలో (దిగువ) నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా చిన్న కొల్వాయి, రేకులపల్లి, కమ్మునుర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని మరియు పశువులు, గొర్రెలు మొదలైనవి నది పరీవాహక ప్రాంతంలోకి వెళ్లకుండా జాగ్రత్త గా చూసుకోవాలని మరియు గ్రామస్తులు, గొర్రెల కాపరులు మరియు రైతులు గోదావరి తీర ప్రాంతాలకు అక్కడికి వెళ్లకుండా చూసుకోవాలని తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎస్. ఐ రాజు సూచించారు.

## వ్యాయశాలల మరమత్తులు వెంటనే చేపట్టాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణము లో ఉన్న ఓపెన్ జిమ్స్ వాటి మెయింటెనెన్స్ చేపట్టాలని జగిత్యాల పట్టణంలో ఉన్న వాకర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీలైనంత తొందరలోనే అన్ని జిమ్ములు మెయింటెనెన్స్ రిపేర్ చేయడం జరుగుతునని అన్నారు. గ్రౌండ్స్ 10 రోజులకు ఒకసారి క్లీన్ చేయించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధరూర్ క్యాంపు వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వర్ రావు. రైల్వే ట్రాక్ అధ్యక్షుడు బొల్లారం రాజయ్య . వివేకానంద మినీ స్టేడియం అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న ,మున్సిపల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు పాత సుధాకర్ , స్కైన్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ కొరకు కోర్ట్‌కు వెళ్లిన రిటైర్మెంట్ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బెనిఫిట్స్ చెల్లించడం లేదు. ప్రస్తుతం ఆ బెనిఫిట్స్ మొత్తం పదివేల కోట్లకు చేరుకుంది. ఉద్యోగంలో చేరి అంకిత భావంతో పని చేసిన పిదప రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో వారి కుటుంబానికి చేయాల్సిన పనులు ఎన్నో ఉంటాయి. ఉద్యోగులకు హక్కుగా వెంటనే రావాల్సిన బెనిఫిట్స్ ను ప్రభుత్వం ఇవ్వనందున రిటైర్డ్ అయిన ఉద్యోగులు హై కోర్ట్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి దాపురించిందని రిటైర్డ్ ఉద్యోగులు పేర్కొంటున్నారు. జగిత్యాల జిల్లా నుండి చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు ఈ మధ్యలో హై కోర్ట్ కు వెళ్లగా పన్నెండు వారాల లోపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించా ల్సిందిగా హై కోర్ట్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని రిటైర్డ్ టీచర్ నర్సింగ రావు తెలిపారు.

## సివిల్స్ ఉచిత శిక్షణ కొరకు ఈనెల 12న ఆన్ లైన్‌స్క్రీనింగ్ టెస్ట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రము తెలంగాణ బీ.సి.స్టడీ సర్కిల్!!!వారిచే హైదరాబాద్ లో 9 నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత శిక్షణ కొరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి), మంచిర్యాల్ జిల్లా కీ చెందిన అభ్యర్థులకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ తేది12 ఉదయం 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు నిర్వహించబడును. కావున ఆన్లైన్ లో ధరఖాస్తు చేసిన అభ్యర్థులు వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో, వారికి కేటాయించిన సమయములో సంబంధిత ఇంజనీరింగ్ కళాశాలలో, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తో హాజరుకాగలరు. పరీక్ష సమయం రెండు గంటలు.అభ్యర్థులు హాల్ టికెట్లు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవలసిందిగా కోరుతున్నాం. అభ్యర్థులు సంబంధిత కళాశాలలో పరీక్ష క్నేద్రానికి హాల్ టికెట్ తో 30 నిముషాలు ముందుగా చేరుకోగలరు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 0878 2268686 లో మరియు బీ.సి.స్టడీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో ఆఫీస్ పని వేళలలో సంప్రదించండి

# మెట్‌పల్లి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## -కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దరమే లక్ష్యమని వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో గురువారం కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి, ప్లాస్టిక్ కవర్స్ పైన పాట రూపంలో మున్సిపల్ సిబ్బంది,బి ఎల్ ఓ లకు, ఆర్పి లకు, ప్రజలకు అవగాహన చేసినారు కమిషనర్ మోహన్ మాట్లాడుతూ కళా బృందాల చే తడి చెత్త, పొడి చెత్త,హానికారమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ కవర్స్ గురించి అవగాహన చేయడం జరిగింది. ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త, పొడి చెత్త,హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని కోరినారు. రోడ్లమీద కానీ మురికి కాలువలో గాని ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు, ఈగలు,వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య పాలవుతారని వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల గురించి అవగాహన చేస్తూ వార్డులో ఉన్నటువంటి చెట్ల కుండీలలో డ్రమ్ములలో ఉన్న నీటిని దోమలు వ్యాప్తి చెందకుండా తీసివేయాలని తెలిపారు. వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని మీ ఇంటి లోపల ఇంటి పరిసరాలలో



పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు ఆగినచో దోమల వ్యాప్తి చెందగలవని పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపినారు. మెట్పల్లి పట్టణమును చెత్త రహిత పట్టణముగా తయారు చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, ఆర్ పి లు,బి ఎల్ ఓ లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కాంగ్రేస్ నాయకులు శ్రీనివాస్‌కు సన్మానం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



మండలం లోని ఆత్మకూరు ఓం శ్రీ సాయి దివ్య మందిరంలో గురు పౌర్ణమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్, సాయి శ్రీనివాస హాస్పిటల్ మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్ లను ఆలయ అధ్యక్షుడు బిజ్జారపు నవీన్ గురువారం సభ్యులతో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు రవి శర్మ ఆశీర్వచ్నన అందచేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంగుల బలరాం మూర్తి,ఆలయ సభ్యులు కైలాష్,గంగాధర్,రాజం,సత్యనారాయణ,కాంగ్రేస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్, నాయకులు నేరేళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసీ పత్రం అందించిన ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని సత్తక్కపల్లి గ్రామానికి చెందిన తోట రమేష్‌కు మంజూరైన రూ. 2,00,000/ల విలువ గల ఎల్‌ఓసి చెక్కును బాధితుడికి గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఆరేళ్ళ రాజగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



స్థానిక నారాయణ దాసు ఆశ్రమంలో ఈ రోజు వేముల రాంరెడ్డి ఆధ్వర్యంలో భగవద్ గీత శిక్షణ తరగతులు ప్రారంభ మయ్యాయి. ఈ రోజు నుండీ 10రోజుల పాటు సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు రోజు గంట పాటు ఈ శిక్షణ తరగతులు ఉంటాయని సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎలగంధుల కైలాసం, కటుకం సురేష్, నూనె కుమార్, మార రాజేశం, ప్రముఖ వ్యాఖ్యాత, ప్రముఖ బిల్డర్, వ్యాపార వేత్త, పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గరుడసేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గురువారం గరుడసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు సాయంత్రం దేవాలయం లో గరుడ సేవ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శోభాయాత్రకు మహిళా, భక్తులు మంగళహారతులతో స్వామికి ఘన స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, ఆలయ అర్చకులు నరసింహాచారి, ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## గురు సేవయే ధైవ సేవ

-దేవుడి ప్రతి రూపమే గురువు

-నామ జపం ద్వారానే దేవుడి అనుగ్రహం

-శ్రీ శ్రీ శ్రీ సద్దురు స్వామిసమర్ధ మహారాజ్ అభిభాషణ

-దుబ్బాక ఆశ్రమంలో స్వామి దర్శనం చేసుకున్న జగిత్యాల భక్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేవుడి ప్రతిరూపమే గురువని,గురువుకు సేవ చేస్తే చాలని ఆయన అన్ని చూసుకుంటాడని శ్రీ శ్రీ శ్రీ సద్గురు స్వామిసమర్ధ మహారాజ్ అన్నారు. గురుపౌర్ణమినీ పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లాలోని సద్గురు స్వామి సమర్థ మహారాజ్ ఆశ్రమానికి జగిత్యాలకు చెందిన నీలం దశరథ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సద్గురు స్వామిసమర్ధ మహారాజ్ భక్తులనుద్దేశించి అభిభాషణ చేస్తూ..గురువు వద్ద సద్గుణంతో ఉంటూ గురువు మాటను పాటిస్తూ ఉంటే ఆయన జ్యానాన్ని ప్రసాదిస్తాడని, అందుకుగురువు చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. గురువు అంటే ఒక పర్వతం, ఒక గుడి లాంటివారని,గురువు దగ్గర అహం ప్రదర్శించకుండా ఉంటేశిష్యులను గురువు ఎప్పుడు పర్యవేక్షిస్తుంటాడని స్పష్టం చేశారు. గురువు, శిష్యులు బంధం జన్మ జన్మల అనుబంధమని చెబుతూగురువుపై నమ్మకంతో ఉంటే మనకు ఏది కావాలో, సమయం వచ్చినప్పుడు గురువు అడగడకుండానే ఇస్తారని సద్గురు స్వామిసమర్ధ మహారాజ్ పేర్కొన్నారు. తల్లి, తండ్రి, గురువు, ధైవాన్ని పూజించండని, నామ జపం ద్వారానే దేవుడీ అనుగ్రహం దొరుకుతుందన్నారు. గురువుకు సంబంధించిన పారాయణం చేస్తే ఆయనే మనకు అన్ని ప్రసాద్దిస్తాడని చెప్పారు. ప్రాపంచిక స్థితి నుండి ఆధ్యాత్మిక స్థితికి మార్చడమే మనం నమ్మిన దేవుడు ఇచ్చే గొప్ప వరమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం పనిచేయాలని సూచించారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆశ్రమానికి మహిళలు భక్తులు తరలిరాగా క్యూ పద్ధతిలో స్వామివారిని దర్శించుకుని తమ సమస్యలు చెప్పుకుని ఉపశమనం పొందారు. స్వామిని దర్శించుకున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శోభా, నాగరాజు, వంగల కిషన్, ధనుంజయ్, చక్రపాణి,బట్టు రాజు, సభిత, రాణి, వీణ, లహారీ, లావణ్య, దివ్య,తదితరులున్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కార వేదిక

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బిర్ పూర్ మండలం లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల వేదిక నిర్వహిస్తున్నట్టు బీర్పూర్ మండల ఏ.ఈ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజు 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు బీర్ పూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో విద్యుత్ వినియోగ దారులు పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నట్టు విద్యుత్ వినియోగదారులు తమకు సంబంధించి విద్యుత్ సమస్యలను ముఖాముకి ద్వారా అధికారులకు తెలియజేయవచ్చును అని ఎలక్ట్రిక్ అధికారులు సమస్యలను తెలుసుకొని పిర్యాదు స్వీకరించి వినియోగ దారుల సమస్య లు పరిష్కరిస్తారని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ అదికారులు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు ఏ డి ఈ సిందూర్ శర్మ , ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ నిజామాబాద్, ఏ.ఈ శ్రీనివాస్, మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

## పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం

మల్లాపూర్ ప్రభాతవార్త:



రైతులు నాట్లు వేసే ప్రస్తుత ముమ్మర దశలో పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది రైతులను పంట పొలాల్లోనే కలిసి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం గుండంపల్లి గ్రామం సందర్శించిన సందర్భంగా మెటుపల్లి ఎన్పీడీసీఎల్ డీఈ మధుసూదన్ మాట్లాడుతూ రైతులు ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి సమాచారం అందిస్తే సరిచేస్తారని, కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని హితవు పలికారు. ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తామని, వదులుగా యుండి వేలాడే తీగల మధ్య అంతర స్తంభాలు వేస్తామని, కొత్త కనెక్షన్లు సత్వరంగా జారీ చేస్తామని తెలిపారు. మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని, వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, ఇళ్లల్లో బట్టలు ఆరవేసుకునేందుకు జీఐ వైరు ఉపయోగించరాదని సూచించారు. జగిత్యాల జిల్లా లో విద్యుత్ ప్రమాదాలను రాబోయే నెలరోజుల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి, సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు.

## మడేలేశ్వర రజక సంఘం ఎన్నిక

ఇల్లంతకుంట,ప్రభాతవార్త :

మండలములో ఓబులాపూర్ గ్రామ మడేలేశ్వర రజక సంఘం ఎన్నికలు గురువారం జరిగాయి. గ్రామ అధ్యక్షుడిగా లింగంపల్లి మల్లయ్య,ఉపాధ్యక్షులుగా నల్లగొండ రాములు,కార్యదర్శిగా చింతల తాడం లక్ష్మీ మ్రరాజ్యం,కోశాధికారిగా చింతలతాడం కనకయ్య,నల్లగొండ దేవయ్య లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పంచాయతీల ప్రగతి పరిశీలన సన్నద్ధం

**స్వచ్ఛ పురస్కారాలకు గ్రామాల ఎంపిక**

**పరిశీలనకు రానున్న కేంద్ర బృందాలుగ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**

**ఒక్కొక్క జిల్లాలో 20 గ్రామ పంచాయితీల ఎంపికకు నిర్ణయం**

**ప్రతి గ్రామంలో 16 గృహాల్లో సర్వే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి*

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వివిధ పథకాల కింద నిధులను మంజూరు చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో విద్య, వైద్యం, రహదారులు, మంచినీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి నూతన పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీంతో గ్రామాలు అగ్ర భాగాన అభివృద్ధిలో నిలుస్తున్నాయి. ప్రస్తుతము ఏ గ్రామాన్ని చూసినా కనీస సౌకర్యాలు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా పలు పథకాలను ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేస్తూ గ్రామాల పురోభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వము స్వచ్ఛ సర్వేక్షన్ పథకం కింద గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి ప్రగతిని పరిశీలించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రగతిని పరిశీలించేందుకు గాను కేంద్ర బృందాలను గ్రామాలకు పంపేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. గ్రామాల ప్రగతి ని పరిశీలించి మెరుగుగా ఉంటే స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో కేంద్ర బృందాలు పర్యటించి గ్రామాల ప్రగతిని పరిశీలించి నివేదికలను అందజేయనున్నారు. త్వరలో గ్రామాల్లో ఈ బృందాలు పర్యటించనున్నాయి. సర్వే బృందాలు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచేలా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అధికారులు కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర బృందాలు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 పథకం కింద నిర్మించిన మరుగుదొడ్లు, నిర్వహణ, గ్రామాల్లో పారిశుధ్య పనుల పరిస్థితి, సురక్షి త మంచినీటి సరఫరా తదితర అంశాలను కేంద్ర బృందాలు పరిశీలించనున్నాయి. అంతేకాకుండా వ్యర్థాల సేకరణ బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య పరిస్థితులు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఇంకుడు గుంతల నిర్మాణము వాటి నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలను పరిశీలిస్తారు. కేంద్ర బృందం సభ్యులు స్వచ్ఛ సర్వేక్షన్ పథకం కింద చేసిన పనులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా స్పష్టంగా పరిశీలిస్తారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తిచేస్తే సదరు పనులకు మార్కులను కూడా కేటాయించి స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేస్తారు. ఒక్కొక్క జిల్లాలో 20 వరకు గ్రామపంచాయతీలను స్వచ్ఛ పురస్కారాల కింద ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన ఒక్కొక్క గ్రామంలో 16 గృహాలను సర్వే చేస్తారు. సర్వే పూర్తి చేసిన తర్వాత ఆ వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో నమోదు చేస్తారు. ప్రగతిలో మెరుగైన గ్రామాలను గుర్తించి ఎంపిక చేసి అనంతరము మరోసారి పరిశీలించి స్వచ్ఛ పురస్కారాన్ని అందజేయనున్నారు. జరిగిన ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఎంపిక చేసిన గ్రామాలలోని గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణము వాటి వినియోగము ఎలా ఉంది పరిశీలిస్తారు. ఇంకుడు గుంతలు నిర్మించారా లేదా చూస్తారు. చెత్త నిర్వహణ ఎలా ఉందో పరిశీలిస్తారు. తడి, పొడి చెత్తలు వేరుచేసి డంపింగ్ యార్డ్ లకు తరలించి కంపోస్టు ఎరువులను తయారు చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని కేంద్ర బృందం పూర్తిస్థాయిలో పరిశీలిస్తుంది. చాలా గ్రామాలలో చెత్తను వేరు చేయకుండా ఒకే చోట డంపు చేస్తున్నారు. కంపోస్ట్ ఎరువులను తయారు చేయడం లేదు. దీంతో చెత్త నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. నిత్యము వ్యర్థాలను ఎలా సేకరిస్తున్నారు చూస్తారు. ఎంపిక చేసిన గ్రామాలకు కేంద్ర బృందాలు రానున్న నేపథ్యంలో ఆ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పథకానికి ఎంపిక అయ్యేందుకు గ్రామాలు పోటీ పడుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్లను ఇవ్వడంతో గ్రామంలో చెత్త ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. గృహాల్లోని చెత్తను కూడా ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యాడ్ లకు తరలిస్తున్నారు. దీంతో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటున్నాయి. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో కొన్ని గ్రామాలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలంటే వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ నుండి నెలకు 8500 రూపాయలు వేతనం చెల్లించాలి. నిధుల కొరతతో ఎక్కువమంది పారిశుధ్య కార్మికులను నియమించడానికి ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వమే నిధులు మంజూరు చేసి వేతనాలు చెల్లిస్తే ఎక్కువ మందిని పారిశుద్ధ్య కార్మికులను నియమించుకుంటే గ్రామాలను మరింత పరిశుభ్రంగా తయారు చేయవచ్చు. ప్రతి గ్రామము స్వచ్ఛ పురస్కారాలకు ఎన్నిక అయ్యే అవకాశం ఉంటుంది. ఈ పురస్కారాలు గ్రామాలలో పోటీ తత్వాన్ని పెంచుతాయి. ప్రతి గ్రామపంచాయతీ పురస్కారం పొందేందుకుగాను గ్రామాలను స్వచ్ఛగా తయారు చేసుకునే అవకాశం ఉంటుంది.

# సంక్షేమ పథకాలను పారదర్శకంగా నిర్వహించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



*భువనగిరి, జులై 10 ప్రభాతవార్త*

: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "చేయూత పింఛన్ లపై" అవగాహన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్షన్ ఆఫీసర్ల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పింఛన్ల అమలులో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రధానంగా తీసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ఎంపీడీవోలు,ఎంపీ ఓలు, ఏ.ఈ.ఓ,పం చాయతీ సెక్రెటరీలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి ఇల్లు ఎందుకు కట్టుకోలేదో తెలుసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి ఇంటి పనులు మొదలు చేయించాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగ ుతుందన్నారు. ఇల్లు కట్టే మేస్త్రి లతో మాట్లాడి తక్కువ ధరతో ఒకే రేటుతో ఇల్లు కట్టేలా చర్యలు చేపట లని సంబంధిత అధికారులకు సూచించారు.ఇసుక, చువ్వ, కంకర, ఇటుకలు , సిమెంటు తదితర మెట ీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు వచ్చేలా యాజవ ాన్యంతో మాట్లాడి సహకరించాలన్నారు. అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ లబ్ధిదారుల ఇళ్లు త్వరగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్క అధికారి పర్యవేక్షి ంచి ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ అవగాహనా కార్యక్రమానికి హాజరైన గోపాల్ రావు డైరెక్టర్ (పెన్షన్),మరియు టెక్నికల్ టీమ్ చేయూత పింఛన్ల అమలు విధానంపై సమగ్రమైన అవగాహన కల్పించారు. పింఛన్ల పంపిణీలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, పోర్టల్ పరంగా తలెత్తే సమస్యల పరిష్కార మార్గాలు వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025, వనమహోత్సవం 2025 లాంటి ముఖ్యమైన కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , జిల్లా పరిషత్ సిఇఒ శోభారాణి ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

*మిర్యాలగూడ. జూలై 10 ప్రభాతవార్త:*

అంటు వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొన్న స్ఫూర్తితో క్షయ వ్యాధి నిర్మూలనకు పాటు పడి క్షయ రహిత జిల్లాగా నల్లగొండ ని తీర్చిదిద్దామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షయ ముక్త్ భారత్ అభియాన్ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మనదేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్యారోగ్య శాఖదన్నారు. క్షయ నిర్మూలనను సవాల్ గా స్వీకరించి దానిని పారదోల్లెందుకు వైద్యారోగ్య శాఖతోపాటు సంబంధిత శాఖలు కృషి చేయాల న్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు తమ విధులను సాధారణ పద్ధతిలో కాకుండా గుర్తింపు వచ్చేలా పనిచేయాల న్నారు. అందుకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు అధికంగా ఉన్నందున అందులో పని చేసే డ్రైవర్లు, హమాలీలు,ఇతరులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ ను ఆదేశించారు. సేవాదృక్పథంతో పని చేసిన ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానిస్తామన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున 20 లక్షల రూపాయల విలువ గల ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్రే మిషన్ ను వైద్య ఆరోగ్య శాఖకు ఇస్తున్నందుకు ఆమె వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) జె.శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రులు సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి. జిల్లా ఉపవైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కేస రవి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ప్రతినిధులు భద్రం, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో తుంగపాడు లో గల ఎన్ డి ఆర్, అవేష్ గోదాములను సందర్శించి అక్కడ యూరియా నిలువలను పరిశీలించారు. డిమాండ్ కనుగుణంగా యూరియా సరఫరా ఉండాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్, మార్క్ఫెడ్ డిఎం నేరెళ్ల జ్యోతి, ఇన్చార్జి ఏ డి ఏ దీ రావత్ సైదా నాయక్, పలు కంపెనీల ప్రతినిధులు, టోకు ధ ర ల డీలర్లు తదితరులున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి, అన్ని హంగులతో నడకదారులకు ఉపయోగపడేలా దానిని తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలపై సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి ఈ వెంకన్న. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ తో సమీక్షించారు.



# రసమయి చీకటి జీవిత చరిత్రను బట్ట బయలు చేస్తా..

❖ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో..
❖ గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు రోడ్డు ఎందుకు నిర్మించలేదు..
❖ కమిషన్లతో బ్రతికిన నీచపు బతుకు మిది..
❖ నా.. అవినీతి నిరూపిస్తే, రాజకీయాల నుండి తప్పుకుంటా..
❖ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

మానకొండూర్, ప్రభాతవార్త :



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అరాచకాలు, అక్రమాలు, అవినీతిని భరించలేకనే మానకొండూరు నియోజకవర్గం ప్రజలు భయంతో తూతూ అని తరిమి కొట్టారని అయినప్పటికీ సిగ్గు లేదా..? అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. గురువారం మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు రోడ్డు నిర్మాణం ఎందుకు చేపట్టలేదని, రోడ్డు నిర్మాణ పనులకు 70 కోట్లు నిధులు మంజూరయని దొంగ పత్రాలను చూపించి ప్రజల మోసం చేసింది మీరు అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడదిన్నర కాలంలోనే గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రసమయి బాలకిషన్ పదేళ్ల పాలనలో ఎంపీపీ,, జడ్పిటిసి, మార్కెట్ కమిటీ, ప్రతి అభివృద్ధి పనులల్లో కమిషన్లు కాంట్రాక్టర్ల వద్ద తీసుకొని బతుకుతున్న నీచ బతుకు మీది కదా అని సూటిగా ప్రశ్నించారు. నాడు డొక్కు స్కూటర్, నేడు వేలకోట్ల రూపాయల అధిపతిగా మీకు ఇవన్నీ ఏక్కడి నుండి వచ్చాయని ఇదంతా అక్రమ సంపాదన కాదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క కాంట్రాక్టర్, ఎవరివద్దనైనా నేను కమిషన్లు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంట అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సవాల్ విసిరారు. రసమయి బాలకిషన్, అలియాస్ రాసలీల రసమయి నీ చీకటి బాగోతాన్ని, భూ అక్రమాలు, అవినీతి, కమిషన్లు, జీవిత చరిత్రను బయటపెట్టి , పోస్టర్లు అంటిస్తామని ఎమ్మెల్యే సూచించారు. కమిషన్ లేనిదే పనిచేయని బుద్ధి రసమయిది కాబట్టే, వంకర బుద్ధితో నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రసమయి బాలకిషన్ ఇప్పటికైనా ఆరోపణలు మానుకొని, అభివృద్ధిలో సలహా సూచనలు ఇస్తే, స్వీకరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని రసమయి బాలకిషన్ కు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రవీంద్ర చారి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విజయ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని విజయ హాస్పిటల్లో 2.5 కిలోల కణితిని తొలగించి అరుదైన చికిత్స చేశారు. కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన లక్ష్మి 50 సంవత్సరాలు కడుపులో ఉబ్బసం, విపరీతమైన నడుము నొప్పితో అనేక హాస్పిటల్ తిరిగినప్పటికీ నయం కాకపోవడంతో కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో వైద్యులు డాక్టర్ రేగొండ రాజేష్ ను సంప్రదించారు. ఆమెను పరీక్షించిన రాజేష్ అరుదైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ ద్వారా 13 సెంటీమీటర్ల కణితి గుర్తించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స సర్జన్ డాక్టర్ నారాయణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జగదీష్ లు పాల్గొని సుమారు గంటన్నర సేపు శస్త్ర చికిత్స చేసి కనితిని తొలగించారు. ఈ కణితిని తొలగించడంలో చికిత్స అనంతరం లక్ష్మీ ్మ ఆరోగ్యంగా ఉండడంతో రోగి కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన మేడిపల్లి మండల ఎస్సై

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండల ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై శ్రీదర్ రెడ్డి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. మేడిపల్లి మండలంలో చట్టవ్యతిక పనులకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు.



## చందుర్తిలో పడకేసిన పారిశుధ్యం

### -పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది

చందుర్తి జూలై 10 ప్రభాతవార్త:





చందుర్తి మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసింది, వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహిం చకపోవడంతో డ్రైనేజీలో చెత్తా చెదారం పేరుకుపోయి దో మల బెడద తీవ్రమైంది, ఇటీ వల గ్రామంలో దోమల బెడద తీవ్రతం కావడంతో పలువురికి విష జ్వరాలు ఆస్పత్రి పాల య్యారు, గ్రామంలో పోంచెట్టి నర్సయ్య, చిలుక లక్షి ్మ, రాజవ్వ తదితరులకు దోమలు కాటు వేయడంతో కాలుకు ఇన్స్పెక్షన్ అయ్యి ఆస్పత్రిలో చేరి లక్ష లాది రూపాయలు ఖర్చయ్యాయి. గ్రామంలో గచ్చుబావి, ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయం, గ్రంథాలయం రోడ్డు,బ్యాంకు కాలనీతోపాటు ఇతర ప్రాంతాల్లో డ్రైనేజీ పేరుకపోవడంతో దోమలు పెరిగాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది డ్రైనేజీలను శుభ్రం చేయక పోవడంతో పలువురు విష జ్వరాల పాలవుతున్నారు. పంచాయతీ అధి కారులు, సిబ్బంది నిరక్ష ్యంతోనే మండల కేంద్రంలో పారిశుద్ధం అధ్వానంగా మారిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు, గ్రామ ప్రత్యేక అధికారి పారిశుధ్యం పై పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారినిస్తుంది. ఇప్పటికైన అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డేలో పాల్గొన్న ఇప్పలపల్లి వాసి

వీణవంక, ప్రభాత వార్త:

ఒడిశా రాష్ట్రం రాజధాని భువనేశ్వర్ లో గురువారం ఐసిఐఆర్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే లో వీణవంక మండలం ఇప్పల పల్లి గ్రామానికి చెందిన ఫిషర్ మెన్ ఎలవేని సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ మత్స్య రైతుల పక్షాన ఫిషరీస్ మంత్రికి మరల సీడ్ అందించడం జరిగింది. అరుదైన అవకాశం కల్పించిన ఫిషరీస్ జిల్లా అధికారి విజయ భారతి, సిఫా సీనియర్ సైంటిస్ట్ రాజేష్ లకు సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

◆ గురుకుల పాఠశాలల మాజీ కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గురుకుల పాఠశాలల మాజీ కార్యదర్శి,బిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.మెట్పల్లి పట్టణంలోని ఆరపేట సమీపంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి గురువారం సందర్శించారు.ఈసందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెనూ ప్రకారం అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.పాఠశాల లో నెలకొన్న పలు సమస్యలను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,వినతిపత్రం అందచేశారు.అలాగే విద్యుత్ కోతలు ఎక్కువ ఉన్నందున, పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే కు విద్యార్థులు విన్నవించగా..ఎమ్మెల్యే సంజయ్ స్పందించి,15కేవీ జనరేటర్ ను పాటశాలకు అందచేస్తానని తెలిపారు.వీరి వెంట విద్యార్థుల తల్లిదండ్రులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సాయిరామ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటల నుండి ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు, మధ్యాహ్నం హారతి, సాయంత్రం శ్రీ సాయి పల్లకి సేవ పుర వీధుల్లో నిర్వహించారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు యాగాలు చేపట్టారు. దేవాలయంలో గురు (వ్యాస) పౌర్ణమి సందర్భంగా సాయినాథుని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పూజల నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.కాంతరెడ్డి, కాంగ్రెస్, బిఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు





# మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనుల వేగం పెంచాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారమితలో గురుపూర్ణిమ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



నగరంలోని మంకమ్మతోట పారమిత లిటిల్ జీనియస్,పారమిత ఉన్నత పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల అదినేత డా: ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా పారమిత పాఠశాలల అదినేత డా: ఇనుగంటి ప్రసాదరావును విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వ్యాస మహాముని పుట్టి న రోజు పురస్కరించుకుని హిందువులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారనీపారమిత అదినేత అన్నారు.గురువులు మనందరికీ మార్గదర్శకులు, ఉపాధ్యాయులను గౌరవించడం వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన కర్తవ్యమన్నారు.ఈ క్రమంలో చేసిన తప్పులను ఎత్తి చూపిస్తూ మనలను సక్రమ మార్గంలో నడిపే ప్రతి గురువుకి మనం ఋణపడి ఉండాలన్నారు. అలాగే వారు చూపించిన మంచి మార్గంలో నడుచుకుంటూ మన జీవితానికి సార్ధకత చేసుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గురువు ప్రాధాన్యాన్ని తెలిపే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్‌రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, కవిత,సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా సాయిబాబా మందిరంలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ,ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాలు అందజేశారు. ముందుగా ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, సాయిబాబా దేవాలయ చైర్మన్ వాల అంజిత్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మాశం సాగర్, చలిగంటి సంపత్, ముక్కెర సతీష్ కుమార్, మాసం రామకృష్ణ, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, అంజయ్య, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, కుంభం చిరంజీవి, బాకారపు రమేశ్, సునీల్, గట్టు శ్రీధర్, గుడాల మహేందర్ గౌడ్, రావుల రవిగౌడ్, రమణ, పోలాడి రామారావు, చిన్న రవి, రవి, సూరం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, మైనర్లు డ్రైవింగ్ చేయవద్దని, అన్ని అర్హతలు కలిగి, నిబంధనలు పాటించినప్పుడు మాత్రమే రోడ్డుపై డ్రైవ్ చెయ్యాలని చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ కోరుతున్నారు. చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ సమీపంలో గురువారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో వివిధ వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి డ్రైవ్ చేస్తూ పట్టుబడిన కొంతమంది మీద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే పోలీస్ శాఖ కెమెరాలు నిరంతరం పని చేస్తూ పట్టిస్తాయని ఎస్సై తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన కొద్ది సేపట్లోనే పట్టుబడిన వారిపై కేసులు వెంటనే నమోదు అవుతు న్నాయని అంటున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఆర్టీసీ జోనల్ హాస్పిటల్‌లో ఎక్స్ రే సౌకర్యం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఆర్టీసీ జోనల్ ఆస్పత్రి కరీంనగర్ లోఎక్స్ రే సేవలు గురువారం నుంచి అందుబాటులోకి వచ్చాయి . ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎ.వి గిరిసింహారావు మాట్లాడుతూ.. నిత్యం రోడ్డు మీద ప్రయాణించే డ్రైవర్లు,కండక్టర్లు,గ్యారేజ్,వర్క్ షాపు సిబ్బంది గాయాల బారిన పడుతుంటారని వివరించారు.వాటిని నిర్ధారించడానికి ఎక్స్ రేఉపయోగ పడుతుందన్నారు.ఉన్నత శ్రేణి డిజిటల్ ఎక్స్ రే మెషీన్ ని అందించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.పలువురు ఆర్టీసీ సిబ్బంది విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తంచేశారు.

## కోరా జాన్సన్ ఎఎన్‌సి స్కూల్‌లో
## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



వ్యాసపూర్ణిమ ముగించుకొని కోర జాన్సన్,ఎఎన్ సి లలో ఘనంగా గురుపూర్ణిమ సంబరాలు గురువారం జరుపుకున్నారు.అందులో బాగంగా విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని తెలిపే పాటలు నృత్యాలు ప్రదర్శించారు. ముందుగ పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్ రెడ్డి లు సరస్వతి అమ్మవారి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయులందరికి సత్కారం చేసారు.అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ అన్నీ వృత్తులకంటె ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పధన్నారు.వారు చేసే సేవా విద్యార్థులని తీర్చి దిద్దె సమర్థత ఒక్క ఉపాధ్యాయులకే ఉందన్నారు.ఒక విద్యార్థి గొప్ప స్థాయిలో నిలబడ్డడానికీ చిన్ననాటి నుండీ ఎంతో మంది ఉపాధ్యాయులు ఎదుగుదలకి తోడ్పడతారని పెర్కొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు
## పంపిణీ చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అర్హులైన వారిని ముఖమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని,ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.గురువారం కరీంనగర్ లో చెక్కులు పొందిన వారిలో దానవేణి రమేష్,కటకం దేవయ్య,కుర్ర రాజేశ్వరి,గాజుల తిరుపతి,పెనుకుల సాయి కిరణ్,మహమ్మద్ యూసుఫ్, అస్మా సుల్తానా లు ఉన్నారు.

## హిమ్మత్ నగర్ గ్రామస్థుల రిలే నిరాహార దీక్ష

వీణవంక, ప్రభాత వార్త:



తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ నుండి తమ గ్రామం ద్వారా రవాణా జరుగుతున్న లారీల హమాలీ పనిలో కొండపాక గ్రామస్తుల వలె మాకు వారములో సగం రోజులు క్వారీ యాజమాన్యం పని కలిపించాలని కోరుతూ మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామస్థులు పార్టీలకతీతంగా గురువారం అదే గ్రామ పంచాయతీ ఆవరణలో రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. దీనిపై అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లు గెల్లు మల్లయ్య, నల్ల మమత తిరుపతి రెడ్డి, మాజీ విండో చైర్మన్ సమ్మయ్య, మాజీ సర్పంచ్ రాజవీరు, సీనియర్ కాంగ్రెస్ నేత జడల శ్రీకాంత్ ఆధ్వర్యములో జిల్లా కలెక్టర్, తహశీల్దార్ తో పాటు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ప్రయోజనం లేకపోవడంతో ఈ చర్యకు పూనుకొన్నట్లు మాజీ ప్రజా ప్రతినిధులు మల్లయ్య, సమయ్య లు తెలిపారు. దీక్షకు ముందు గ్రామస్థులు డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుపోయి గ్రామములోని దేవతల వద్ద మొక్కులు చెల్లించుకొని దీక్షలో బైఠాయించారు. ఈ శిబిరంలో మాజీ ఎంపీటీసీ లు మల్లయ్య, మమత తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు రాజవీరు, సమ్మయ్య, మండల సీనియర్ నేత జడల శ్రీకాంత్ తో పాటు తదితరులు కూర్చొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ టీపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ సహకారంతో మండలంలోని అంబాల గ్రామానికి చెందిన భోగిని రాజ్ కుమార్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 30 వేల చెక్కును జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన అనిల్ కి రూ. 60వేల విలువ గల చెక్కులను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశం ఐలయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కమలాపూర్ కళాశాలకు ప్రింటర్, స్కానర్ వితరణ

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎం. చక్రధర్ రెడ్డి గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు అద్భుతమైన బహుమతిని అందించారు. వారు సుమారు 21 వేల రూపాయల విలువ చేసే అధునాతన ప్రింటర్, స్కానర్, జిరాక్స్ మిషన్ ను కళాశాలకు అందజేశారు. ఈ యంత్రం కళాశాలలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ఎందుకంటే వారు తమ అసైన్మెంట్లు, ప్రాజెక్టులు, ఇతర విద్యా పనుల కోసం ఈ యంత్రాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చక్రధర్ రెడ్డి ఈ దాతృత్వాన్ని అభినందించి, ఈ యంత్రం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల సిబ్బంది చక్రధర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు గిరవేన కుమార్, సురేందర్, శోభారాణి, లైబ్రేరియన్ అశోక్ కుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా దారి మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట నుండి హుజురాబాద్, హన్మకొండ, హైదరాబాద్, కరీంనగర్ కు ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు పాల కేంద్రం వద్ద గల దారి మైసమ్మ ముందు నుండి వెళుతూ ఉంటాయి. జమ్మికుంట నుండి దూర ప్రాంతాలకు వెళ్లే కార్లు, ఆటోలు, ట్రాలీలు, వ్యాన్లు, లారీలు, బస్సులు ద్విచక్ర వాహనదారులను దారి మైసమ్మ వారిని చల్లని చూపు చూస్తుందని, ప్రయాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా కాపాడుతుందని, దశాబ్దాల



నుండి ఉన్న దారి మైసమ్మకు ప్రత్యేకంగా పూజలు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో జమ్మికుంటకు చెందిన కారు ట్రాక్సి యూనియన్, ఆటో యూనియన్, ట్రాలీ యూనియన్ల సభ్యులందరి సమక్షంలో జమ్మికుంటకు చెందిన మహాలక్ష్మి ఐరన్ షాప్ యాజమాని రామడుగు రవీందర్ రావు దారి మైసమ్మ నూతన విగ్రహాన్ని బహుకరించారు. గురువారం అంగరంగ వైభవంగా దారి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అనంతరం కారు, టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొర్రె పోతులు బలి ఇచ్చి అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జమ్మికుంట సిఐ పై హెచ్ఆర్సి కి ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఒక కేసు విషయంలో జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ పై జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపెల్లికి చెందిన కసుబోసుల వెంకటేశ్వర్లు (వెంకన్న) ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెల 11న అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో తన ఇంటిపై దేశిని కోటీశ్వర్ అనే వ్యక్తి తన అనుచరులతో వచ్చి కర్రతో దాడి చేసి తల పగలగొట్టి గాయపరిచగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మెడికల్ రిపోర్టులు తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో అదే రోజు ఫిర్యాదు చేయగా సిఐ రామకృష్ణ గౌడ్ క్రిమినల్ కేసును సాధారణ కేసుగా మార్చి కేసును బలహీనపరిచాడని క్రిమినల్ కేసును సాధారణ కేసుగా మార్చిన సిఐపై చర్యలు తీసుకోవాలని, అన్ని ఆధారాలతో హెచ్ఆర్సి కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

**-- బాధితుని ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేశాం...**

**-- జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్...**

మెడికల్ రిపోర్టులు, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చట్ట ప్రకారంగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఎవరికి అనుకూలంగా వ్యవహరించవలసిన అవసరం మాకు లేదని చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, చట్ట ప్రకారమే కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## ట్రస్మ నాయకుల హర్షం

చొప్పదండి ప్రభాతవార్త,



విద్యా రంగానికి గత 30 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న ట్రస్మ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావుకు హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల చొప్పదండి ట్రస్మా మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది విద్యారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రమానందరెడ్డి ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కొనమల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్ముడి కనకరాజు నాయకులు నాగోతువినోద్ కుమార్ కడారి రవికుమార్ కొండ గంగయ్య కుర్మాచలం రత్నాకర్ నాగరాజు లింగారావు వడ్లాల స్వప్న తదితరులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ వార్త



## కోరెం సంజీవ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



గత 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలు అందించి నందుకు గాను యూకే కి చెందిన హోప్ థియాటికల్ యూనివర్సిటి అధికారులు హుజురాబాద్ పట్టణానికి చెందిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డికి బుధవారం రాత్రి హైదరాబాద్ లో డాక్టరేట్ పట్టాను అందించారు. టెట్రా స్కూల్ అధిపతిగా, ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా విద్యారంగానికి విశేష సేవలు కోరెం సంజీవ రెడ్డి అందించిన దృష్ట్యా ఆయనకు విద్యారంగ సేవకు గుర్తింపుగా డాక్టరేట్ ప్రధానం చేశారు.

**-- సంజీవ రెడ్డి కి అభినందన....**

మూడు దశాబ్దాలకు పైగా విద్యా రంగానికి విశేష సేవలు అందించిన సంజీవ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల హుజురాబాద్ ట్రస్మా నాయకులు వకులాభరణం వెంకటేశ్వర్లు, పారెడ్డి రవీందర్ రెడ్డి, పరాంకుశం కిరణ్ కుమార్, బద్దుల రాజ్ కుమార్, మాడిశెట్టి ప్రసాద్, జార్జ్ విన్సెంట్, కామని రవీందర్, దాసరి కోటేశ్వర్, నారాయణ రెడ్డి, పిల్లల సతీష్, తిరుపతి, గోపాల్ తదితరులు అభినందించారు.

## చరిత్ర అధ్యాపకులు సాయి చరణ్ కు డాక్టరేట్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పని చేస్తున్న వడ్డేపల్లి సాయిచరణ్ కు కాకతీయ యూనివర్సిటి డాక్టరేట్ లభించింది. చరిత్ర పట్ల మక్కువతో ఆయన కాకతీయ యూనివర్సిటి లోని ప్రొఫెసర్ తాళ్ళపెల్లి మనోహర్ ఆధ్వర్యంలో మెడికల్, హెల్త్ సర్వీస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1853 టూ 1948 అనే అంశం పై ఆయన చేసిన పరిశోధనకు కాకతీయ యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానం చేసింది. కాగా సాయి చరణ్ కు డాక్టర్ రావడం పట్ల గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తులసిదాస్, బండి రాజశేఖర్, వనమాల, మురళి, విజయేందర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## జ్ఞాన జ్యోతిని వెలిగించే వారు గురువులు

**చిట్యాల రూరల్, జూలై 10, ప్రభాతవార్త :** జ్ఞాన జ్యోతిని వెలిగించి విద్యార్థులను ప్రగతిపథంలో నడిపించేవాడే గురువు అని, అలాంటి గురువులను ఆరాధించడానికే గురుపౌర్ణమి జరుపుకుంటారని విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి మాట్లాడారు. గురువు ఆశీస్సులు విద్యార్థుల జీవితానికి దీపస్తంభంలాంటివని, వారి మార్గదర్శకత్వం లేకుండా విజయ మార్గం అసాధ్యం అన్నారు. మొక్కై వంగనిది మ్రానై వంగునా అనే శ్లోకాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని, చిన్నప్పటినుంచే మంచి అలవాట్లు పెంపొందించుకుని చెడు వ్యసనాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, విశ్రాంత హెచ్ఎం తాటి చంద్రమోళి, గ్రామ పెద్దలు గుండెబోయిన నరసింహ, ఏర్పుల వెంకటేశం, ఉపాధ్యాయులు యుగేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, కైలాసం, బ్రహ్మయ్య, యశోదర, విజయలక్ష్మి ్ర, యాదగిరి రెడ్డి, సంతోష్, వెంకటేశం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

**◆సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు**

**◆నూతన షవల్ యంత్రాన్ని ప్రారంభించిన జిఎం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. గురువారం సింగరేణి ఓసిపి1లోని ఎస్ అండ్ డి విభాగంలో బిఇఎంఎల్ కంపెనీకి చెందిన సుమారు 4 కోట్ల 91 లక్షల విలువ గల 6.5 క్యూబిక్ మీటర్ల సామర్ధం గల నూతన షావెల్ యంత్రాన్ని జిఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రంలో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా నియమాలు పాటించడంలో అలసత్వం వహించవద్దని తెలిపారు.



నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణిలోనే ఓసిపి1 ముందు ఉంటుందని, మున్ముందు ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వైవి.రావు, కోట రవీందర్ రెడ్డి, జి.తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఎస్ఓటూజిఎం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఐఇడి డిజిఎం కె.చంద్ర శేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య, అధికారులు జ్ఞానేశ్వర్, నజీర్ అహ్మద్, పిట్ కార్యదర్శులు డిటి.రావు, జి.వెంకటస్వామి, బిఇయంఎల్ మేనేజర్ శర్మ తదితరులున్నారు.

## సింగరేణి డైరెక్టర్‌కు సిఐటియు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్మికుల సొంతిల్లు అమలు కోసం సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రూకు సింగరేణి కాలరీస్ ఎంప్లాస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాటడుతూ సిఐటియు గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణి కార్మికులందరికీ నయా పైసా ఖర్చు లేకుండా, కంపెనీకి భారం పడకుండా ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా సొంతిల్లు అమలు చేయొచ్చని చెప్తున్నప్పటికీ, సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా వినతి పత్రాలు అందించి వివరించినప్పటికీ కార్మికుల కోరిక మేరకు సొంతిల్లు అమలు చేయకుండా, యజమాన్యం 450 కోట్ల రూపాయల తోటి 1003 క్వాటర్లు నిర్మిస్తామని, అందుకు 40!!50 సంవత్సరాల పైబడిన క్వాటర్లు కూల్చేసి వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ క్వాటర్స్ నిర్మిస్తామని యాజమాన్యం ప్రకటిస్తున్నదని అన్నారు. ఇలా చేస్తే సింగరేణి సంస్థలో దాదాపుగా 60 శాతం మేరకు 50 సంవత్సరాలు పైబడిన క్వార్టర్లే ఉన్నాయని, అంటే 1000 క్వార్టర్లు కడితేనే 450 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని, మిగతా కాలం చెల్లిన క్వార్టర్లు కూల్చేసి డబుల్ బెడ్ రూములు నిర్మిస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందో యాజమాన్యం ఆలోచించాలని అన్నారు. అదే కార్మికునికి సొంతిల్లు అమలు చేస్తే కంపెనీకి భారం పడకుండా ఉంటుందని తెలియజేస్తున్నాంమన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు అహర్నిశలు శ్రమించి రక్తాన్ని చెమాటగా మార్చి వేలకోట్ల రూపాయలు లాభాలు తెస్తుంటే కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా సొంతిల్లు అమలు చేయకుండా క్వార్టర్స్ నిర్మించడం వల్ల ఎవరికి లాభం చేకూరుస్తున్నారనే విషయాన్ని ఆలోచించాలని అన్నారు. సింగరేణి స్థలం ఒక ఎకరం కేటాయిస్తే కార్మికునికి 22 లక్షలలో ఇల్లు వచ్చే విధంగా మేము ప్లాన్ చేయిస్తామని, ఇల్లు కట్టి చూస్తామని, ఈ నిర్మాణాలలో అటు కంపెనీ గానీ, కార్మికుని ఎలాంటి భారం పడకుండా కార్మికులందరికీ ఇల్లు వచ్చేలా తమ దగ్గర ప్లాన్ ఉందని, అమలు చేయించి చూపిస్తామని, సింగరేణి చూపించాల్సింది స్థలం మాత్రమేనని, ఇప్పటికైనా యాజమాన్యం ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, ఎస్కె గౌస్, వంగల రామన్న, నంది నారాయణ, పిండం సమ్మయ్య, దుర్గాప్రసాద్, జంగాపల్లి మల్లేష్, జనార్ధన్, సిహెచ్.లక్ష్మణ్, శ్రీకాంత్, మునుకుంట్ల రామన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేనికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ పునఃప్రారంభోత్సవ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ వినతి పత్రం సమర్పించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలకై సింగరేణి సిఅండ్ఎండి బలరాం ప్రకటించినట్లుగా హైదారా బాద్‌లో త్వరగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాట్లు చేయడానికి, తక్కువ పెన్షన్ పొందే విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ రేషన్ కార్డులు మంజూరు కొరకై, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలకై, కనీస పెన్షన్ 10 వేలరూపాయలు చెల్లింపునకై ప్రభుత్వాలతో చర్చించిపై సమస్యల పరిష్కరిం చాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీవాణి హైస్కూల్‌లో గురుపూర్ణిమ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



శ్రీవాణి హైస్కూల్‌లో బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదు అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని గురువును గౌరవించటం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూకిరి రాజు, ఆకుల కుమార్, పొట్ల వెంకటేష్, లింగం నాయక్, దాసరి శ్రీనివాస్, గంధం శంకర్, అంకం కుమార్, జంజర్ల శ్రీనివాస్, అనిల్ కుమార్, నాగేంద్రం, దావ రాజిరెడ్డి, దూడపాక కుమార్, అఖిల్, గణేష్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## బోనమెత్తిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని చందపల్లిలో ముదిరాజ్ పోచమ్మ బోనాల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు. పోచమ్మతల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగ చక్రధర్ రెడ్డి, మోటం నర్సింగం, బూతగడ్డ సారయ్య, తిరుపతి, జక్కుల చంద్రమోళి, మోటమ్ ఆశాలు, మవుటమ్ శంకర్, కొలిపాక సంపత్, గంగుల సతీష్, ఐలవేన దేవేందర్, వేల్పుల కనకయ్య పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశ ప్రజల రక్షణకై, హిందుత్వం, భద్రత, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎనలేని సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి మహానేత జన్మదినాన్ని రక్తదాన శిబిరంతో జరపడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఓ ప్రాణాన్ని కాపాడే గొప్ప అవకాశాన్ని అందించిన ప్రతి దాతకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రక్తదాతలకు రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, ఉరకొండ అపర్ణ, కోడూరి రమేష్, తదగొండ నరసన్న, తోట కుమారస్వామి, పాకాల నరసింహా రెడ్డి, సిలువేరు అంజి, అందే రాజ్ కుమార్ చారి, కుడుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి, జక్కన బాలు, అభిషేక్, బూడిద హర్ష, నరేష్, జక్కుల పద్మ, జక్కుల నరహరి, బియ్యాల మహేందర్, జక్కుల ప్రవీణ్, సాయి పవన్ గౌడ్, మాదరబోయిన రాకేష్, పెద్యం సత్యనారాయణ, సిలారపు కళ్యాణ్, మంజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పదవీ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనక్ ప్రసాద్‌ను గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను పలువురు నేతలు ప్రశంసించారు. గత 13 సంవత్సరాలుగా పెరగని కనీస వేతనాలపై చర్చను ప్రారంభించి, రాష్ట్రంలో సుమారు 1.3 కోట్ల అసంఘటిత కార్మికుల కోసం సంకల్పంతో ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జనక్ ప్రసాద్ చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ సదానందం, వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి, లక్షీ మ్రపతి గౌడ్, దాస్, ఆరేపల్లి శ్రీను, రాజయ్య తదితరులున్నారు.

# నూతన వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం జవహర్ నవోదయవిద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి



వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ పట్టణ శాఖ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్ నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు నాయకులు పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ కునమల్ల రాజశేఖర్ కడారి శంకర్ మహమ్మద్ జహంగీర్ నల్లల అఖిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇదే రోజు భయం గుప్పెట్లో ప్రజలు

**స్కైలాబ్ ఉపగ్రహానికి నేటికీ 46 ఏళ్ళు చనిపోతామని భయం**

**రేడియో వార్తలు విని భయం**

**స్కైలాబ్ బంగాళాఖాతంలో పడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు**

**ఆరోజు పుట్టిన వాళ్లకి స్కైలాబ్ నామకరణం**

**చొప్పదండి ప్రభాతవార్త,** సరిగ్గా 46 సంవత్సరాల కిందట ఇదే రోజు ప్రజలంతా భయభ్రాంతులకు గురైనారు వార్తలు విని ఆనాడు ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురై ఇక అందరూ చనిపోతారని వార్తలు వెలువడినాయి ఆనాడు శాస్త్రజ్ఞులు కనిపెట్టిన స్కైలాబ్ ఉపగ్రహాన్ని కక్ష్య లో ప్రవేశపెట్టేందుకు శాస్త్రజ్ఞులు విశ్వ ప్రయత్నాలు చేశారు కానీ ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఆనాడు రేడియో వార్తలు విని స్కైలాబ్ నివాసాల మీద పడబోతుందనే వార్తలు రావడంతో అందరూ తీవ్ర భయానికి గురయ్యారు చాలామంది వారికి ఉన్న విలువైన వస్తువులను బావులలో గోతులలో గోడలలో పదులపరుచుకున్నారు ఎలాగూ స్కైలాబ్ మనపైననే పడుతుందని భావనతో వారి వద్ద ఉన్న మేకలు కోళ్లు ఇతర ఇతర జంతువులను కోసుకొని విందులు చేసుకున్నారు ఏ నోట విన్న ఇక కొద్దిసేపట్లో చనిపోతామని మానసిక ఆందోళన ప్రతి ఒక్కరిలో ఉండేది చిన్న పెద్ద అందరూ భయం గుప్పెట్లో బతికారు నిమిషం నిమిషం ఏమి జరుగుతుందో నాని11 జూలై 1979 రోజున,తెలియని పరిస్థితులలో వారి ప్రాణాలను అరచేతులు పెట్టుకొని కొట్టుమిట్టాడారు ఆనాటి భారత దేశ ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక చొరవతో శాస్త్రజ్ఞులు దీనిని జనవాసాల మీద పడకుండా చేయాలనే ప్రయత్నాలను ముమ్మరం చేశారు ఈ నేపథ్యంలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడడంతో పెను ప్రమాదం తప్పింది మళ్లీ రేడియో ప్రసారాలలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిందని వార్తలు వెలువడటంతో మనందరం బతికి బయటపడ్డామని ఆనందాలతో





మళ్ళీ హిందూ వినోదాలతో ప్రజలంతా మునిగారు ఈ సంఘటన జరిగి సరిగ్గా నేటికీ 46 సంవత్సరాలు అవుతుంది ఈరోజున పుట్టిన కొందరికి స్కైలాబ్ అనే పేరునే నామకరణం చేశారు ఇప్పటికి వారిని పిలుస్తున్నారు ఈ నేపథ్యంలో చొప్పదండి మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందుల మల్లయ్య చంద్రమ్మ దంపతులకు అదేరోజు కుమారుడు జన్మించారు అప్పటిదాకా చనిపోతామని భయంతో ఉన్న ఆ కుటుంబం ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిపోవడంతో ఇక బతుకుతామని ఆశను పెంచుకున్నారు ఇదే సమయంలో వారికి కుమారుడు జన్మించడంతో అతనికి స్కైలాబ్ గౌడ్ అని పేరును నామకరణం చేశారు.నా కొడుకు పేరు స్కైలాబ్ గౌడ్ అని పెట్టుక్నుకందుల చంద్రవ్వ ఆరోజు మా ఇంట్లో అందరం ఏడ్చుకుంటూ ఉన్నాం ఇక అందరం చనిపోతామని భయపడి పోయాం పైనుండి ఏది వచ్చి పడుతుందని మస్తు భయపడ్డా స్కైలాబ్ గ్రహము బంగాళాఖాతంలోని నీళ్లల్లో పడ్డదని తెలిసింది అదే సమయంలో నాకు కొడుకు పుట్టాడు నా కొడుకు నేను స్కైలాబ్ గౌడ అని పేరు పెట్టుకున్నాను.

# ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నిర్వహించాలి

**తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య**



**మ్యల్యాల, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. ఆయన గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సంఘ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా మాటా డుతూ, రాష్ట్రంలో ఇటీవల కాలంలో ఉపాధ్యాయుల రిటైర్మెంట్లు ఎక్కువగా అవుతున్నాయని వీటి స్థానాల్లో ప్రమోషన్ల ద్వారా పోస్టులను భర్తీ చేసి ఖాళీ పోస్టులకు వెంటనే ఉపాధ్యాయ నియామక పరీక్ష జరిపి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనలో ఆటంకాలు తొలుగుతాయన్నారు. అంతేకాకుండా , పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.. తద్వారా ప్రభుత్వ పాఠశాలలో మరింత నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు

# గురుపౌర్ణమి వేడుకలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం పల్లకీసేవా, అన్నప్రసాదం లో పాల్గొన్నారు. భక్తులు సాయి దర్శనమునకు భారిగా పోటేత్తారు. ఆలయ కమిటి చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే సత్యం ను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటి తరుపున సాయి చిత్రపట మేమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజామాపురం చందు దండె లింగన్న, దూస రాము కటకం మల్లికార్జున్, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, గుర్రం చెంద్రారెడ్డి, మంచికట్ల మల్లేశం, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్టు సభ్యులు నలుమాచు రామక్రిష్ణ, మంద అంజయ్య, దండె క్రిష్ణ, మాదూరి శ్రీనివాస్, పెరుమండ్ల గంగయ్య,పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం అమ్మవారి పల్లకి సేవలు అశేష భక్త జన సంద్రంలో నిర్వహించారు పలువురు భక్తులు అమ్మవారి పల్లకి సేవలో తరించిఅమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు

# గీర్వాణి విద్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త..** పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు యోగా చార్యులైన ఆచార్య ప్రేమ్ సహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు పౌర్ణమి వేడుకను వేదవ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుకుంటామని,తన శిష్యుడైన దత్తాత్రేయకు హితభోధనచేయడం ఎలానో,ఈ గురుపూజ చేయడం వలన ఉత్తమ భావాలు కలిగి, సరైన మార్గంలో నడవడానికి పునాది వంటిదని, మునుముందు ఉపయోగకరమని, విద్యార్థులందరికీ హిత బోధన చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ , పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ మందిరంలో సేవలు

చొప్పదండి ప్రభాతవార్త,



పెగడపల్లి మండల పరిధిలోని రామభద్రుని పల్లె గ్రామంలో ఉన్న విజయలక్ష్మి గణపతి దత్తాత్రేయ మందిరంలో పలువురు సేవలను అందించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి భజన మండలి హనుమాన్ భజన మండలి ఆహ్వానం రావడంతో వారు ఆలయంలో నిర్వహించిన భజన కార్యక్రమాలలో పాల్గొని వారి సేవలను అందించారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి గుర్రం అరుణ మంద విజయ భీమనాతిని విజయ పెంచికల రమాదేవి జననీ దేవి పద్మ రాజమణి శ్రీలక్ష్మి నీరజ రజిత శ్రీ హనుమాన్ భజన మండలి భక్తులు చీకట్లో లచ్చయ్య దండే రవీందర్ డోలకు రాజు, భీమనాథన్ చంద్రమోళి రాజేశం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ృనరసింహారావు .. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుక సాయిబాబా ఆలయంలో ఘనంగా జరుగుతాయని భక్తులందరూ సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారన్నారు. వారికి ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్ , గోలి మహేష్, నాయకులు వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ



నిర్వాహకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు...ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపిన చల్మెవేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలకు ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ృనరసింహారావు .. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుక సాయిబాబా ఆలయంలో ఘనంగా జరుగుతాయని భక్తులందరూ సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారన్నారు. వారికి ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్ , గోలి మహేష్, నాయకులు వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ నిర్వాహకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూజోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త.

శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యా సంస్థలలో వ్యాప పూర్ణి సందర్భంగా గురు పూజోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన కార్యనిర్వహణాధికారి రాధాబాయి హాజరై మాట్లాడారు. వ్యాస మునీంద్రుని గొప్ప తనాన్ని, గురువు విశిష్టతను తెలుపుతూ, సనాతన ధర్మ వైభవాన్ని తెలిపారు. రిటైర్డు ప్రిన్సిపల్ శ్రీ హరి శర్మ మాట్లాఉతూ విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను పొందాలని ఉద్బోదించారు. అదేవిధంగా పూర్వ విద్యార్థి కొంకటి సుభద్ర బాలకిషన్ మాట్లాడారు. అనంతరం చదువులో ప్రతిభ చూపిన 10 మంది విద్యార్థులకు నగదు పురస్కారం బహుకరించి,



ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి, సముద్రాల వేణుగోపాల చార్యులు, ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, కార్యనిర్వహణ ఏఈఓ జయకుమారి, సూపరింటెండెంట్ శ్రీనివాస శర్మ తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్

రుద్రంగి ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కొరకై గురువారం రుద్రంగి మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని, అలాగే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ అందజేస్తున్న నిధుల గురించి, సంక్షేమ అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిపించాలని, ప్రజలు నరేంద్ర మోదీ పట్ల సానుకూలంగా ఉన్నారని, దేశ అభివృధి అంటే గ్రామాల అభివృద్దే అని, గ్రామాలు బాగుంటేనే దేశం, ధర్మం బాగుంటదని, అలాంటపుడు ప్రజలు గ్రామాల్లో బిజెపి నీ గెలిపించాలని, స్థానిక పోరు విషయాలపై చర్చించి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లి గెలుపే లక్ష ్యంగా పని చేయాలని బీజేపి కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఆరు గ్యారంటీలు అమలు



చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అందుకే ఎన్నికలకు భయపడి నిర్వహించడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలకు ఓటమి తప్పదని అన్నారు. ఈ ఎన్నికల ఎవరి సెంటిమెంటు కు సంబంధించినవి కావని, ప్రజలు బిజెపి పార్టీకి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి అశోక్ రెడ్డి, బోయిని రాజు, గండి శ్రీనివాస్, అల్లూరి రవీందర్ రెడ్డి, మల్యాల శ్రీనివాస్, భుక్య నరేష్, నేవూరి కిషన్, తాళ్లపల్లి బాలకిషన్ రావు, అక్కెనపల్లి నర్సింగరావు, బలగం శ్రీధర్, గసికంటి వెంకటేష్ , మర్రిపెల్లి దశరథం, పడాల నరేష్, బొబ్బిలి గణేష్, లౌద్య శ్రీనివాస్, భుక్యా సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ కు సన్మానం

ప్రభాతవార్త కోనరావుపేట:

ప్రజా సంక్షేమంలో ప్రజల నాయకుడు గురువు మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు గురువారంగురు పౌర్ణమి పురస్కరించుకొని రాజకీయ గురువు మాజీ గవర్నర్ కు ఆయన సన్మానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన గత కొన్ని సంవత్సరాల నుండి



రాజకీయంలో కేంద్ర మంత్రిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని ఆయనకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు ఆయన వెంట రూరల్ మం డల అధ్యక్షుడు బూరుగుపల్లి రమేష్ కోనరావు పేట మండల ఉపాధ్యక్షుడు చీకటి మధు రూరల్ సీనియర్ నాయకులు సుంకరి నరేందర్ లుఉన్నారు

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణానికి చెందిన నాయకులు నేరెళ్ల పండు తండ్రి నేరెళ్ల పురుషోత్తమ చారి ఇటీవల మృతిచెందగా, అలాగే పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గుమ్మడి శ్రీనివాస్ తల్లి గుమ్మడి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ృనరసింహారావు .., సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నరాల శేఖర్, గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు నరాల దేవేందర్, కృపాల్, దేవరాజు, సుంకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

చందుర్తి జులై 10 ప్రభాతవార్త:



గురు పౌర్ణమి వేడుకలు చందుర్తి మండలంలో గురువారం ఘనంగా జరిగాయి.గురు పౌర్ణమి సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది, చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అలాగే మిగతా గ్రామాల్లో కూడా గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాయకులు మ్యాకల గణేష్, సంతపూరి బాలు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## వారసంతలో మురికి నీరు

### -పట్టించుకోని అధికారులు

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద ప్రతి గురువారం నిర్వహించే వారసంత లో మూడు గ్రామాల ప్రజలు ఈ వారసంతకు వస్తారు గురువారం నిర్వహించిన వారసంతలో రోడ్డుపై మురికి నీరు దుర్వాసన రావడంతో వారసంతకు వచ్చిన గ్రామస్తులు ఇబ్బంది పడుతూ కూరగాయలను విక్రయించారు కూరగాయల వ్యాపారస్తులు తమ దుకాణ సముదాయంలోకి మురికి నీరు రావడంతో వారు తెచ్చుకున్న కూరగాయలు పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు వెంటనే గ్రామంలో ప్రధాన రోడ్లపై పారుతున్న మురికి నీరును అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు



# రోడ్డు ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

## మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం మైదంబండ ప్రధాన రహాదారిపై ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఆటోను ఢీకొట్టిన సంఘటనలో కేశనపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళా కూలీలకు గాయాలు అయ్యాయి. ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ సిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాగర్ల కీర్తన, మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండవేన మానస, సిద్ధి ఉమాదేవి, చొప్పరి రాధ, కలవేన కోమలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. అదేవిధంగా కరీంనగర్ రేనే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్కారం గ్రామానికి చెందిన ఆరె లక్ష్మయ్యను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,



బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి తదితరులున్నారు.

# ఘనంగా టిఎన్‌జిఓ అధ్యక్షుడు, జెఏసి చైర్మన్ బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు

## రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఉద్యోగులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఘనంగా టిఎన్‌జిఓ అధ్యక్షుడు, జెఏసి చైర్మన్ బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు జరిగాయి. పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో ఉద్యోగులందరూ కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల వేద ఆశీర్వచనంతో ప్రారంభమై, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదాలు స్వీకరించి, ఈ సందర్భంగా బొంకూరి శంకర్ చేతుల మీదుగా ఆలయ ప్రసాద సంచీలు ఆవిష్కరించారు. తదనంతరం స్వచ్ఛంద రక్తదాన శిబిరంను ఏర్పాటు చేయగా 50 మంది ఉద్యోగులు తమ రక్త దానం చేశారు. జిల్లా ఉద్యోగులందరి సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రక్త దానం చేసిన ఉద్యోగులందరికీ రక్తదాన సర్టిఫికేట్‌లను బొంకూరి శంకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. తరువాత ఉద్యోగస్తులందరికీ లంచ్ కార్యక్రమం ఏర్పాటు చేయగా, 600 మంది ఉద్యోగులు భోజన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పే అండ్ బీట్ అకౌంట్స్ అధికారి ప్రభాకర్, జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ శ్రీధర్,



జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, మైన్స్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ట్రెజరీ అధికారి కె.కరుణాకర్, జిల్లా నాన్ గెజిటెడ్ సంఘం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి పిస్క సత్యనారాయణ, ట్రెజరర్ ఏ.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.మహేందర్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు ఏ. సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, రామగుండం అధ్యక్షులు జగన్, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అంజి, పురుషోత్తం రెడ్డి, ప్రేమ్ సాగర్, విష్ణువర్ధన్, రాజయ్య, శ్రీధర్, అజయ్, రాజారత్నం, జిల్లా మహిళా ఉద్యోగ విభాగం అధ్యక్షులు అనిత రెడ్డి, శిల్పా రెడ్డి, సౌమ్య, సుమలత,స్వప్న, స్వాతి పాల్గొన్నారు.

# మంథని వార్త



## చెత్తను వేరు చేయాలి... కాంపోస్ట్ ఎరువు తయారు చేయాలి

### -మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకన్న

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని గురువారం గంగపురి 4వ వార్డు లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మునిసిపాలిటీ కమిషనర్ సిహెచ్. వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి కాంపోస్టు ఎరువు తయారు చేసే విధంగా సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇల్లు ఇల్లు, గల్లి గల్లి తిరిగి ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులోని ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జిలు జితేందర్, శ్రీనివాస్, శివ, సదయ్య, చిరంజీవి సీఏ లు లావణ్య, శ్యామల, స్రవంతి, ఆశ వర్కర్ శ్రీదేవి, యువజన నాయకులు ఎరుకల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో సేవలందించిన ఫౌండేషన్ వారికి ఘన సన్మానం

ఓదెల ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, గురు పూర్ణిమ దినోత్సవం సందర్భంగా వివిధ రంగా లలో సేవలందిస్తున్న వారిని సత్కరిం చారు.గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర దానాలపై రెండు తెలుగు రాష్ట్రాలలో విశేష కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, డాక్టర్ మేరుగు భీష్మా చారి లకు మెమొంటో శాలు వాతో సత్కరించి మిమెంటో అందజేసినారు.సదాశయ ఫౌండేషన్ సేవలను గుర్తించిన పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి నాయకులు ప్రవీణ్, శ్రీనివాసమూర్తి తదితర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాము.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజమోళి,సమ్మిరెడ్డి, రాజలింగయ్య, ఆంజనేయులు, మల్లేశం, లక్ష్మణ్ పాల్గొన్నారు. వీరిని మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఓదెల ఫౌండేషన్ టీం సభ్యులు మెరుగు సారంగం క్యాతం వెంకటేశ్వర్లు. ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు అల్లం సతీష్ లు అభినందనలు తెలిపినారు

## ఓదెల మల్లన్న ఆలయ సిబ్బంది నిరసన

### -ఈఓపై దాడిని తీవ్రంగా ఖండించిన ఆలయ ఈవో ఆలయ సిబ్బంది

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బి సదయ్య ఆధ్వర్యంలో గురువారం ఆలయ సిబ్బందితో కలిసి నిరసన తెలిపినారు ఈ సందర్భంగా ఆలయ ఈవో బి సదయ్య మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం కార్యనిర్వాహణాధికారిపై నిన్న జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం గ్రామము ఓదెల పెద్దపల్లి జిల్లా కార్యనిర్వహణాధికారి,అర్చకులు అలాగే సిబ్బంది తో కలిసి అందరు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటు సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య, ఏ నరసింహచార్యులు, భవాని, అంతాక్షరి, ఆలయ సిబ్బంది భూమయ్య శ్రీను సుధీర్ తో పాటు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి శాకాంబరి ఉత్సవం

మంథని ప్రభాతవార్త:





ఆషాడమాసం, వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహిం చారు. ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చన, పూజలు నిర్వహిం చారు. అమ్మవారి మూలవిరాట్ తో పాటు ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగాయలు, పూలతో అలంకరించారు. మహిళలు సామూహిక శ్రీ లలితా పారాయణాన్ని నిర్వహించారు. భక్తులు ప్రత్యేక భజనలు చేశారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా వారికి తీర్థ అన్నప్రసాదాల వితరణ చేశారు.

## ఐఎన్‌టియుసి సీనియర్ నేత కన్నాల నర్సయ్య మృతి పట్ల సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఐఎన్‌టియుసి సీనియర్ నేత కన్నాల నర్సయ్య మృతి పట్ల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గోదావరిఖని జనక్ భవన్‌లో కన్నాల నర్సయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ సదానందం, వికాస్ కుమార్ యాదవ్, లక్ష్మీపతి గౌడ్, దాస్, ఆరేపల్లి శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థాన ఈఓపై దాడిని ఖండించిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ దేవాదాయ శాఖలోనే నీతి, నిజాయితీ గల అధికారిణిగా, భద్రాచల రాముల వారి దేవాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆలయ కార్య నిర్వహణ అధికారిని లాల్ కోట రమాదేవిపై జరిగిన దాడిని పెద్దపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కట్ట రాజనందం, ప్రధాన కార్యదర్శి నాగుల మల్యాల కుమారస్వామి, కోశాధికారి నాగవెల్లి





శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు కాసర్ల నరసింహా చారి, మడుపు అంజయ్య, మునిగంటి కృష్ణ, సిరికొండ వేణు గోపాల్ ఒక ప్రకటనలో ఖండించారు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గురు పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఆలయ పూజారులు ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రాంతంలో మునీశ్వరాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా మండలోజు మునయ్య మరియు బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం రోజున మునీశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు అనంతరం అన్న ప్రసాదం అందజేశారు.

# వేములవాడలో ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు, భక్తులతో సాయిబాబా ఆలయం కిటకిటలాడింది. కళాకారులు భక్తి పాటలు పాడి భక్తులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో పట్టణ ప్రజలు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువులకు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:





గురుపౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో గురువులకు బిజెపి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, బిజెపి రాష్ట్ర కౌన్సెలింగ్ మెంబర్ గోపు బాలరాజు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, గురువుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

చందుర్తి జులై 10 ప్రభాతవార్త:

గురు పౌర్ణమి వేడుకలు చందుర్తి మండలం లో గురువారం ఘనంగా జరిగాయి, గురు పౌర్ణమి సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది, చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అలాగే మిగతా గ్రామాల్లో కూడా గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాయకులు మ్యాకల గణేష్, సంతపూరి బాలు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.



## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలి

వేములవాడ, ప్రభాతవార్త:



కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా నేడు అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని పార్టీ నాయ కులకు, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో హిందూ ధర్మం బలంగా ఉందంటే కేవలం కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో ఎన్నిదాడులు జరిగినా వెనుకడుగు వేయకుండా పోరాటాలు చేసిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి బండి సంజయ్ అన్నారు. అలాంటి మంచి వ్యక్తి జన్మదినాన్ని ప్రతి గ్రామంలో కేక్ కట్ చేసి సంబురాలు జరపాలన్నారు. ఉదయం 9గంటల 30 నిమిషాలకు అన్ని గ్రామాలలోని ఆలయాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేయాలని కోరారు.

# గురు పూర్ణిమ వేడుకల్లో ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్, తిప్పాపూర్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో గల శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో



గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సాయిబాబా, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణ కుంభంతో విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ఆయన అభిషేకం నిర్వహించి, స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టిబి ముక్త్ భారత్ అభియాన్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని 14వ వార్డు న్యూ అర్బన్ కాలనీలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 60 సంవత్సరాలు పైబడిన వారు, దూమపానం అలవాటు ఉన్న వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, రెండు వారాలకు మించి



దగ్గు ఉన్న వారు తెమ, ఎక్స్‌రే పరీక్షల నిమిత్తం ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర్, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, సీనియర్ టిబి సూపర్ వైజర్ గంగాధర్, ఎఎన్ఎం లలిత, శైలజ, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఆషా కార్యకర్తలున్నారు.

# ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేకే జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరెశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పర్శ హనుమాన్లు లతోపాటు పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# పీహెచ్‌డి పూర్తి చేసిన అనూష

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, నక్కల పేట గ్రామానికి చెందిన ఓ రైతు కూతురు సుద్దాల అనూష పి హెచ్ డి పూర్తి చేయడంతో డాక్టరేట్ సర్టిఫికెట్ ను ఆమెకు అందజేశారు.నక్కల పేట గ్రామానికి చెందిన అనూష రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్నతనం నుండి చదువు పట్ల ఆమెకు ఆసక్తి ఉండేది. కాకతీయ విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రం విభాగంలో పి హెచ్ డి పూర్తి చేయగా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కృష్ణమాచారి డాక్టరేట్ సాధించినట్లు ప్రకటించి డాక్టరేట్ పట్టాను ఆమెకు అందించారు.ఈ సందర్భంగా స్థానికులు అనూషను అభినందించారు.

# విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

–ఎలుక భగవాన్ యాదవ్

ఎండపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ పథకాలను ఎత్తివేసే యోచన లో ఉందని వదంతులు వస్తున్న క్రమంలో తక్షణమే విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే ట్రస్ట్ బ్యాంకు నిధి అనే కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారని, ఈ ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు చదువుతూ రాణిస్తుంటే, ప్రభుత్వం ఓర్వ లేక పోతుందని, అందుకే ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే దురాలోచనతోనే పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే సహించేది లేదని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈసీ మెంబర్‌గా బత్తిని పవిత్ర ఏకగ్రీవం

ధర్మపురి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో ఎన్నుకోగా ధర్మపురి పట్టణానికి చెందిన మహిళా జర్నలిస్ట్ బత్తిని పవిత్ర జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా ధర్మపురికి చెందిన జర్నలిస్టులు ఆమెను అభినందించారు.



# భక్తిశ్రద్ధలతో.. శిరిడిసాయిబాబా, గీతమందిర్‌లో గురు పౌర్ణమి వేడుకలు..

## గురునామస్మరణతో మారుమ్రోగిన జమ్మికుంట


జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





వ్యాసపౌర్ణమి (గురుపౌర్ణమి) పర్వదినం సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మిగణపతి శిరిడిసాయిబాబా, శ్రీకృష్ణ గీతామందిర్ ఆలయాలలో ఉదయం 5గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయాలలో కాగడ మండపారధన, ఆవాహిత దేవత హోమం, పూర్ణహుతి, నక్షత్ర కలశభిషేకం, పంచామృతాభిషేకం, నవగంగాభిషేకం, అశేశంగా తరలివచ్చిన భక్త జనుల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం బాబా విగ్రహాన్ని దేదివ్యమానంగా సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి, మధ్యాహ్న హారతి స్వామివారికి అందజేసారు. అశేశంగా తరలివచ్చిన భక్తులు శిరిడి సాయిబాబాను దర్శిం చుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయంత్రం 6గంటల ప్రాం తంలో బాబాకు సహాస్త్ర నామఅర్చన, పల్లకిసేవ నిర్వహించి శేజ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదా చార్యులు, సముద్రాల కిషోరాచార్యులు, హర్షాచార్యులు, బాచి ఆచార్యులు పాల్గొనగా, ఆలయ ఉత్సవ నిర్వాహ కులు, వేలాది మంది భక్తులు పాల్గొ న్నారు. జమ్మికుంట





మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ఔదంబర వృక్షం (మేడిచెట్టు)కు కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నుండి గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన శ్రీ దత్తాత్రేయ స్వామి పాదికలకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శేషం వరప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ దత్తాత్రేయస్వామి సహిత శ్రీ భక్తాంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల రవీందర్, పూసాల సతీష్, ఒల్లాల బావుశెట్టిలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

### గీతమందిర్ ఆలయంలో లక్ష కుంకుమార్చన, లక్ష పుష్పార్చనలు..

గురుపౌర్ణమి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గీతామందిర్ (శ్రీకృష్ణ) ఆలయంలో శ్రీకృష్ణ భగవానునికి, లక్ష్మిదేవికి ఆలయ అర్చకులు ఉదయం గురుపౌర్ణమి సందర్భంగా పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేదివ్య మానంగా అలంకరించారు. ఆశేశంగా తరివచ్చిన మహిళలు వేద మంత్రోశ్చరణల మధ్య లక్ష కుంకుమార్చనలు, లక్ష పుష్పార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు ఆలయాలలో కిటకిటలాడారు.

### ఇల్లందకుంటలో.. సాముహిక శ్రీ సత్యనారయణ స్వామి వ్రతాలు..

ఉత్తర తెలంగాణలో అపరఅయోద్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయ సమీపంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య సత్రం నందు సాముహిక శ్రీ సత్యనారయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో సతీసమేతంగా హాజరై సత్యనారయణ స్వామి వ్రతాన్ని ఆచారించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసారు. ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు కాసం నగేష్, నిర్వాహక బృందం అన్ని ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలి

- మహిళా సంఘాల మరింత బలోపేతం కావాలి
- పల్లె దవాఖానా ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ముత్తారం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన, తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ముత్తారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపట్టారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను, పల్లె దవాఖాన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పారుపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రం, చెంచు కులస్తుల శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. అదేవిధంగా అడవీశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓడేడు, ఖమ్మంపల్లి బిటి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం తనిఖీ చేసి, ఐకెపి



కేంద్రంలోని చిల్లి (మిర్చి) సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చుపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. పల్లె దవాఖానా ద్వారా గ్రామంలోని ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పారుపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు తీసుకున్నారు. పాఠశాలలో నూతన ప్రీ ప్రైమరీ క్లాసులను ప్రారంభించారు. అభివృద్ధి కోసం అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పారుపల్లి ఎంపిపిఎస్ పిఎం శ్రీ కింద ఎంపికైందని, దీని అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెంచు కులస్తుల కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. అడవీ శ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాసులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో డిజిటల్ క్లాసులపై విద్యార్థులు నేర్చుకున్న వాటిని అడిగి తెలుసుకున్నారు. ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిల్లీ (మిర్చి) సెంటర్‌ను సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా కారం పొడి తయారు చేసి, విక్రయించి, లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, ఎంపిడిఓ సురేష్, ఐకెపి ఎపిఎం పద్మ, పంచాయతీ రాజ్ ఎఇ జగదీష్ తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ప్రజాధనాన్ని వృధా చేయవద్దు

-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రజా ధనాన్ని వృధా చేయకుండా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌సమీక్ష సమావేశంలో సూచించిన అంశాలు.జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష నిర్వహించారు జగిత్యాల పట్టణానికి మంజూరైన 50 కోట్లు,విలీన ప్రాంతాలకు మంజూరు ఆయన 20 కోట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, వాటర్ కు మంజరైన 32 కోట్లు,అమృత్ స్కీమ్ 38 కోట్లు,జనరల్ ఫండ్, 15వ ఫైనాన్స్, ఎల్ ఆర్ ఎస్ స్టాంప్ డ్యూటీ ఇతర నిధులు తో చేపట్టాల్సిన పనులపై చర్చించారు.అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ కాలనీలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు,కరెంట్ పోల్స్,ట్రాన్స్ ఫార్మర్,వీధి దీపాలు ఏర్పాటు అంచనాలు రూపొందించడం.పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయం లో డ్రైనేజీ,పైప్ లైన్ ల విషయం లో ముందస్తు చర్యలు తీసుకోవాలని,రోడ్డు వేసిన తర్వాతా మళ్ళీ తవ్వడం వంటివి పునరావృతం కాకుండా చూడాలి.ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి.వర్షా కాలం దృష్ట్యా పట్టణంలో దోమల నివారణ చర్యలు, ఫ్యాగింగ్,ఆయిల్ బాల్స్,గుంతలు పూడ్చడం చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై అర్ పి లతో కలిసి వార్డు అధికారులు అవగాహన,కర పత్రాల పంపిణీ చేయటం చేయాలి.రెవెన్యూ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలి..రెవెన్యూ విభాగం లో అవసరమైతే వార్డు ఆఫీసర్ లను వాడుకోవాలి..వార్డు ఆఫీసర్ లు ఉండడానికి ఒక కార్యాలయం అవసరం ఆ విధంగా చర్యలు తీసుకోవాలీ.పట్టణంలో జరుగుతున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.నూతన నిర్మాణాల విషయం లో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని,సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎ ఈ లు శరన్,అనిల్,రెవెన్యూ,ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం,వార్డు ఆఫీసర్ లు,అర్ పి లు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని ఉప్పల్ సాయిబాబా మందిరంలో షిరిడి సాయిబాబా ను దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించి వేడుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి యొక్క ప్రత్యేకతను గురించి ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన నాయకులు అధికారులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా కమలాపూర్, శనిగరం, మర్రిపల్లి గూడెం, శంభునిపల్లి, దేశరాజు పల్లి, మాదన్నపేట పలు గ్రామాలలోని ఆలయాల భక్తులు భక్తిశ్రద్ధలతో వేడుకలు సమర్పించారు.

